# తెలుగుజ్యోతి

తెలుగు కళాసమితి ద్వారా వెలువడుచున్న సారస్వత పత్రిక

# TELUGU JYOTHI

*A Literary Magazine*

*from The Telugu Fine Arts Society, Inc.*


మా
తెలుగు తల్లికి
మల్లెపూదండ



మా
కన్నతల్లికి
మంగళారతులు

TFAS
[redacted]

Bulk Rate
US Postage
PAID
[redacted]

TO

Address Correction Requested

*February 1986*

# తెలుగుజ్యోతి

తెలుగు కళాసమితి ద్వారా వెలువడుచున్న సాహిత్య పత్రిక



---

సంపుటి : 3 ఫిబ్రవరి '86 సంచిక : 2

---





**The Telugu Fine Arts Society, Inc.**

**(A Not for Profit Corporation)**

**తెలుగు కళాసమితి**

**77 Hillcrest Avenue, Morristown, N.J. 07960**





**Board of Trustees**
**1986 - 1988**

*President*
Dr. Rama K. Jonnada
(201)267-1764

*Vice President*
Mr. Ram Ammanamanchi
(718)565-7543

*Secretary*
Dr. V. Rajarao Bandaru
(201)821-4268

*Treasurer*
Ms. Nirmala Akkapeddi
(201)267-7424

**Committee Chairpersons**

*Cultural*
Mr. Chintalapati S. Sastri
(201)390-4037

*Educational*
Mr. Sankararao Polepalli
(201)445-3279

*Literary*
Dr. K. V. Rao
(718)886-4647

*Philonthrophic*
Ms. Mangala Gouri Manikonda
(201)297-7422

*Social*
Ms. Vijayalakshmi Chimmiri
(718)445-6098





*Editor*
Dr. Kidambi Raghunath
1 Woodlake Dr.
Piscataway, NJ 08854
(201)463-0876





We acknowledge with thanks the Editors of Andhra Jyothi Telugu weekly and Wisdom magazines for allowing us to publish material from their magazines.

THANKS TO KVR chary, Dr. Prasad, Dr. Rao, Jasti Sathyanarayana, Prabha & Usha Raghunath for bringing this magazine



## మా మాట

ఈ నెల వరకు అమెరికా లోని రచనలే ఎక్కువగా వచ్చాయి. ఈ విధంగానే ముందు కూడా ఎక్కువ రచనలు మీ నుండే రావాలి. మొన్న జరిగిన Board of Trustees Meeting లో కొన్ని ముఖ్యమైన నిర్ణయాలను తీసుకొనడం జరిగింది. వచ్చే నెల ప్రచురిస్తాము. ముఖ్యంగా న్యాయగుర్తులతో వినాయక చవితి ఈ సంవత్సరం నిర్వహించడం జరుగుతున్నది. ఇదిగాక మన తెలుగు జ్యోతి సంపాదకుడిగా డా. కిడాంబి రఘునాథ్ గారిని Permanent గా చేయుటానికి General Body ముందు రాబోయే కార్యక్రమములో పెట్టి, vote తీసుకొనడానికి నిర్ణయం తీసుకున్నాము. మీ అభిప్రాయము తెలపాలి. వివరములకు 3వ పేజీ చూడండి. మార్చి 29న జరుపబోయే సంగీతోత్సవానికి మీరందరూ రాగలరని విశ్వసిస్తున్నాము. మన పత్రిక ఇక్కడే గాక భారతదేశంలో కూడా పేరు సంపాదించుకుంటూంది. మీ ఆదరణ దీనికి ముఖ్యం. మరోసారి మీ చందాను Renew చేయమని కోరుతున్నాను.

— రామకృష్ణ జొన్నాడ (KR)

## విషయ సూచిక ........... INDEX :


1. APPLICATION FORM .......... 3
2. అట్టమీంది బొమ్మ .... శ్రీ నగేష్ నల్లమోతు .......... 5
3. మనము - మన పరవాళతులు ..... కి.ర .......... 5
4. లాజిక్ ... చిన్న కథ ..... పుష్పాలినాథ్ .......... 6,7
5. PROBLEM OF THE MONTH .......... 6
6. భారతంలో మన తెలుగు జ్యోతి ... కిడాంబి రఘునాథ్ .......... 8
7. TELUGU JYOTHI'S 20 QUESTIONS .... KVRao .......... 9
8. MATRIMONIAL .......... 10
9. FIA COMPETITION RESULTS .......... 11
10. గృహప్రవేశము ... అలివేలు మంగ శాస్త్రి - కథ .......... 12,13
11. Perfect Questions - Perfect Answers - KANUMALLA .......... 14,15
12. మాయా వినోదం .. MAGIC . బి.వి.-కట్టబ్బరావు .......... 16
13. APPEAL .......... 17
14. సంగీతోత్పత్తి .... అంబరన్ ... వ్యాసం .......... 18,19
15. HOPEFULLY, YOURS ... LALITHA KATTOJU ... POEM .......... 19
16. సంక్రాంతి ముగ్గులు .... శిరీష గాత్రి .......... 19
17. దేశం .... గీతం ..... పీ యస్ మురళి .......... 20
18. మువ్వన్నెల జెండా .. కనకారావు పులాడి . గేయం .......... 21
19. గమనం - గేయం ... ఆచార్య తిరుమల .......... 21
20. INCOMETAX .... DAMA VENKIAH .......... 22,23
21. వంటలు - పిండి వంటలు .... సుబ్బలక్ష్మి .......... 24
22. సంధురుషి ... గేయం .... శ్రీ నగేష్ .......... 24
23. గళ్ళ నుడికట్టు ... బాబు ఎస్.-బంగారు .......... 24
24. సమ్మణ పాడుక స్తుతి ... రాధాశాస్త్రి .......... 25
25. ఉద్యోగం .. కథ ... దేవరకొండ .......... 26
26. జీవితం ... కథ ... బి.ఆర్.కె. రావ్ .......... 26
27. ఆమె కథ .. కథ .. పాలకుర్తి లలిత .......... 26
28. దరిద్రం ... కథ .... కవితా ప్రసాద్ .......... 26
29. అమెరికా ఇల్లాలి ముచ్చట్లు .... కిరణ్మయి .......... 28
30. దుష్టి పూతం ... కథ .... ఎస్.ఎ. శర్మ .......... 27
31. ANSWERS TO BRAIN TEASERS - 6 - SUBBARAO .......... 29
32. FOOD FOR THOUGHT .. MY - ANDAVOLU .......... 29
33. ANSWERS TO 20 QUESTIONS .......... 30
34. కార్యక్రమాలు .......... 32



ADS: ALI-4; DATAGURU-5; BANK OF INDIA 9; STATE BANK OF INDIA-10; LAKSHMI PALACE-11; NEETHA-12; RAMESH SAKARIA-13; VRD-13; KOLLURI-14; INDIA BAZAAR-15; SHAMIANA-16; VEMPATY-16; VENKIAH-17; CORAL & JADE-19; FLUSHING CARPET-20; RKVIDEO-21; PAUL RAJAN-21; GORTI-23; MANIKONDA-23; RADHIKA-24; GUDAVALLI-25; N SETHIA-28; AIR INDIA-31; KAMALA-32.




**The articles published and the views expressed are those of the authors only and not necessarily reflect the opinions of either the editors or the Telugu Fine Arts Society.**

BENEFITS TO MEMBERS OF TELUGU FINE ARTS SOCIETY

1. Receive our literary magazine"TELUGU JYOTI every month, which contains: stories, cartoons, 20 interesting questions and answers, literary articles, poems and sonnets, important news about our motherland,description of mythological characters and stories, articles and essays depicting our cultural heritage especially directed towards the youth, art drawings, announcements about important events and many more.
2. Chance to participate in cultural events arranged by the society.
3. Annual membership directory to know about your friends and develop new acquaintances.
4. Opportunity to improve your telugu diction and teach to your offspring.
5. A forum to express your views and ideas for your betterment and that of your kin.
6. A medium to herald your achievements and those of your family.
7. A place to develop your artistic talents
8. Free advertisemnts/ announcements of important events in your life.
9. A means to foster friendship among your brothern and make them feel at home and wanted.

PLEASE JOIN AND SEE AND FEEL FOR YOURSELF THE ADVANTAGES UNIQUE TO YOU.

TELUGU FINE ARTS SOCIETY

# The Telugu Fine Arts Society, Inc.

(A Not for Profit Corporation)

తెలుగు కళాసమితి

## MEMBERSHIP APPLICATION FORM

19___( NEW/RENEWAL)

MEMBER: MR/MRS DR/MS ________________
LAST FIRST

SPOUSE: MR/MRS DR/MS ________________
LAST FIRST

CHILDREN/ DATE OF BIRTH ________ ________

ADDRESS: ________________
NO./STREET/APT.NO.

________________
CITY/STATE/ZIP CODE

PHONE: ________________

OCCUPATION: ________ ________
MEMBER'S SPOUSE'S

I DO NOT HAVE ANY OBJECTION TO PUBLISH MY NAME/SPOUSE'S NAME/ CHILDREN'S NAMS/CHILDREN'S AGES/ADDRESS/PHONE No/MY OCCUPATION/ SPOUSE'S OCCUPATION IN YOUR ANNUAL MEMBERSHIP DIRECTORY.

(PLEASE STRIKE OUT UNWANTED ITEMS)

DATE__________ SIGNATURE__________

MEMBERSHIP: ( ) LIFE $100 ( ) FAMILY $18/YR.
( ) SINGLE $12/YR. ( ) STUDENT $6/YR.

CHILDREN ABOVE 18 YEARS AND WORKING SHOULD OBTAIN SEPARATE MEMBERSHIP.

PLEASE MAIL CHECKS WITH THE APPLICATION FORM TO, TFAS, C/o Dr. Muralikrishna Akkapeddi, 40 Whitewood Drive, Morrisplains, NJ 07950. Phone: (201) 267-7424

Children of the members automatically becomes members of the TELUGU YOUTH ASSOCIATION.

మన సంస్కృతీ రక్షణకు, భావితరములలో వ్యాపింప జేయుటకు, తెలుగు కళాసమితి పాటు పడుతున్నది!!!

718-899-5959 OPEN SEVEN DAYS A WEEK

# ALI ENTERPRISES

# AUDIO VIDEO OUTLET, INC.

73-08 37TH AVENUE, JACKSON HTS. NY 11372

TV'S, VCR'S, MAJOR APPLIANCES, ETC. (110-220 VOLTS)

RETAIL . WHOLESALE . EXPORT

MAIL ORDERS EXECUTED PROMPTLY

BIGGEST EXPORTER OF 220 VOLTS APPLIANCES TO INDIA

SPECIAL DISCOUNTS FOR TFAS MEMBERS

## మా అట్ట మీంది బొమ్మని మా చక్కని తెలుగమ్మని మా జ్యోతికి తెచ్చింది తెనాల్లోని శ్రీ వి.ఎస్.రావు.

దేశం మూలమూలల్లో తెలుగు రంగవల్లుల్ని వెల్లివిరియింప జేసిన శాతవాహనుల పాలనా పాటవం -... గృహాల్ని తీర్చి దిద్దటంలోనే గాక, దేశ బాధ్యతల్ని ధీరత్వంతో, వీరత్వం తో నిర్వహించటంలో తెలుగు మహిళలు సాటిలేని వారని ఋజువు పరచి, మహావీరుల్ని మరపింపజేసిన నాటి కాకతీయుల రాణి రుద్రమ్మ భుజకీర్తి ఘనత- పల్నాటి కొదమ సింగాల పోరు పరాక్రమాలు - రాతిసీమనే రతనాల సీమగా రవళింపజేసిన శ్రీ కృష్ణదేవరాయల కీర్తి చంద్రికలు - కవితల పుష్పాలు, రచనఫలాల్ని విస్తృతంగా ఫలింపజేసిన ఆయన కళాపిపాస సుగంధాలు — రాచరికపు కీర్తులను తృణప్రాయంగా- ధనరాసుల్ని దుమ్ము ధూళులుగా భావించి రమ్య రచనల్ని గావించిన 'పోతన్న' రచనామృతాలు - ఎందరో మహానుభావులకు సాదరంగా వందనాల నర్పిస్తూ - తెలుగు జాతికే, సర్వమానవ జాతికే విలలేని గీతాల్ని అందించిన త్యాగయ్య రమ్యగీతాలు- శృంగార రసాస్వాదననే ఆధారంగా రమ్య భక్తి గీతాల్నాలాపించిన క్షేత్రయ్య మృదుమధుర గాన ప్రవంతి. ——

వీనుల విందు చేస్తున్నప్పుడు - తెలుగు నుడి తార సాహితీ సౌరభం వ్యాపిస్తున్నప్పుడు, పరవశించని, పరితపించని తెలుగు గుండె ఉంటుందా? "మా తెలుగు తల్లికి మల్లె పూలదండలు వేలు"..

—— శ్రీనగేష్ నల్లమోతు
PORT WASHINGTON, NY.

## మనము - మన పఠనాసక్తులు

భారత దేశములోని ముఖ్య భాషలలో హిందీ అయిన తరువాత ఎక్కువ మాట్లాడే భాష తెలుగు. ఆంధ్రప్రదేశ్ జనాభా సుమారు 54,000,000. అక్షరాస్యత సుమారు 40% తీసుకుంటే కనీసం 22,000,000 మంది చదువగలరన్నమాట. కేరళ రాష్ట్రం జనాభా సుమారు 26,000,000. అందులో 80% అక్షరాస్యత అనుకుంటే సుమారు 21,000,000 చదువగలరు. అయితే వార్తాపత్రికలు, సారస్వత పత్రికల విషయంలో మాత్రము తెలుగువారు వెనుకంజ వేస్తున్నారు. ప్రక్కనున్న పట్టిక చూస్తే అర్థమవుతుంది. రాజకీయాలన్నా, సారస్వతమన్నా, సంస్కృతన్నా మనకు చాలా ఇష్టం. చదవడమూ ఇష్టమే. అయితే ఈ పత్రికల విషయంలో ఎందుకంత వెనకపడ్డాము అంటే చిత్రమే అనిపిస్తుంది. మనకు కొని చదవడము కొంచెం ఇష్టముండదు. ప్రక్కవాని (ఇంటిలోని) పత్రిక తీసుకుని చదవడమంటే మనకు చాలా ఇష్టం. మొన్న ఇండియాకు వెళ్ళినప్పుడు బస్సు ప్రయాణము తటస్థించింది. ఓ నాలుగు పేపర్లు, ఐదు జ్యోతి చిత్రలు పట్టుకుని ఎక్కాను. ప్రయాణపు అయిదు గంటల లోపల నా పేపర్లు నేను చదవలేదు. బస్సులోని వాళ్ళందరూ చదివేశారు.

WE DELIVER THE BEST IN THE BUSINESS!
SPECIAL SALE ON DEMO UNITS
LATEST IBM-PC AT IN STOCK
Hayes IBM HERCULES EPSON PCjr. PGS apple COMPAQ AMDEK QUADRAM CORPORATION OKIDATA WANG
(Our prices are the lowest in New York)
DON'T COMPROMISE: COME TO THE SPECIALISTS!
We Will Write Programs To Meet Your Business Needs.
PERIPHERALS: • MONITORS — all brands • PRINTERS • DISK DRIVES • MODEMS
SOFTWARE: • ACCOUNTING • EDUCATIONAL • MEDICAL • GAMES • TRAVEL AGENCY
DATAGURU
75-23 Broadway, Elmhurst, N.Y. 11373 (718) IBM-6100

చదవగలిగినవారందరూ వారి స్తోమతు పట్టి ఈ పత్రికా వ్యాసంగము కొంచెం ద్రవ్య వితరణ చేసి పెంపొందించుకుంటే అటు ప్రచురణకర్తలకు, ఇటు వ్యాసరచయితలకూ encouragement వచ్చి మంచిమంచి పుస్తకములు, మనం గర్వించదగ్గ సాహిత్యము వెలువడటానికి అవకాశముంటాయి. ధనమూలం ఇదం జగత్ అన్నారు పెద్దలు. మరి మీరేమంటారు???? . . . . . . . . . . . (కి.ర)

(ఇది ఎవరినీ ఉద్దేశించి వ్రాసినది కాదు. (కి.ర)

## Leading Newspapers and Magazines in India

***Following is the list of leading newspapers, magazines and periodicals in India. The name of the language in which they are published is given in parentheses after the name. The circulation figures of these periodicals (having a combined circulation of all editions of over 75,000 during July-December, 1982, the latest available period) are given in the last column.***

### DAILIES

| | |
|---|---|
| 1. Malayala Manorama (Malayalam) | 506,567 |
| 2. Indian Express (English) | 533,727 |
| 3. Times of India (English) | 504,216 |
| 4. Ananda Bazar Patrika (Bengali) | 396,224 |
| 5. Nav Bharat Times (Hindi) | 377,895 |
| 6. Mathrubhumi (Malayalam) | 351,441 |
| 7. Hindu (English) | 337,257 |
| 8. Jugantar (Bengali) | 325,585 |
| 9. Daily Thanti (Tamil) | 280,492 |
| 10. Eanadu (Telugu) | 271,647 |
| 11. Hindustan Times (English) | 257,749 |
| 12. Statesman (English) | 242,186 |
| 13. Punjab Kesari (Hindi) | 226,562 |
| 14. Gujarat Samachar (Gujarati) | 196,801 |
| 15. Daily Jagran (Hindi) | 188,135 |
| 16. Maharashtra Times (Marathi) | 182,073 |
| 17. Prajavani (Kannada) | 174,172 |
| 18. Dinamani (Tamil) | 172,210 |
| 19. Loksatta (Marathi) | 168,931 |
| 20. Hindustan (Hindi) | 161,271 |
| 21. Tribune (English) | 160,421 |
| 22. Sandesh (Gujarati) | 148,357 |
| 23. Bombay Samachar (Gujarati) | 141,751 |
| 24. Navabharat (Hindi) | 141,196 |
| 25. Amrita Bazar Patrika (English) | 136,642 |
| 26. Nai Dunia (Hindi) | 135,926 |
| 27. Rajasthan Patrika (Hindi) | 135,478 |
| 28. Sakal (Marathi) | 132,514 |
| 29. Kerala Kaumudi (Malayalam) | 126,535 |
| 30. Decan Herald (English) | 114,491 |
| 31. Andhra Prabha (Telugu) | 100,943 |
| 32. Aryavarta (Hindi) | 84,654 |
| 33. Phulchhab (Gujarati) | 84,567 |
| 34. Kannada Prabha (Kannada) | 82,161 |
| 35. Dinamalar (Tamil) | 81,505 |
| 36. Jansatta (Marathi) | 78,770 |
| 37. Samaj (Oriya) | 78,632 |

### WEEKLIES

| | |
|---|---|
| 1. Kumudam (Tamil) | 556,893 |
| 2. Vaaraantri Rani (Tamil) | 380,396 |
| 3. Anand Vikatan (Tamil) | 256,386 |
| 4. Manorajyan (Malayalam) | 220,455 |
| 5. Mangalam (Malayalam) | 218,808 |
| 6. Dharmayug (Hindi) | 212,433 |
| 7. Sunday (English) | 190,758 |
| 8. Chitralekha (Gujarati) | 187,467 |
| 9. Illustrated Weekly of India (English) | 170,643 |
| 10. Kalkandu | 174,784 |
| 11. Grah Shobha (Hindi) | 193,732 |
| 12. Mayapuri (Hindi) | 174,242 |
| 13. Bombay Samachar (Gujarati) | 163,280 |
| 14. Sudha (Kannada) | 158,907 |
| 15. Blitz (Hindi) | 155,108 |
| 16. Kungumam (Tamil) | 143,431 |
| 17. Blitz (English) | 142,567 |
| 18. Screen (English) | 139,733 |
| 19. Shree (Marathi) | 112,201 |
| 20. Prajamata (Kannada) | 110,310 |
| 21. Saptahik Hindustan (Hindi) | 99,378 |
| 22. Pravashi (Gujarati) | 99,402 |
| 23. Jyoti Chitra | 91,458 |
| 24. Mathrubhumi Ills. Weekly (Malayalam) | 88,504 |
| 25. Desh (Bengali) | 87,996 |
| 26. Anandprabha (Telugu) | 85,716 |
| 27. Devi Weekly (Tamil) | 75,638 |

### FORTNIGHTLIES

| | |
|---|---|
| 1. Sarita (Hindi) | 276,058 |
| 2. India Today (English) | 192,477 |
| 3. Champak | 161,870 |
| 4. Manorama (Hindi) | 155,973 |
| 5. Madhuri (Hindi) | 113,844 |
| 6. Filmfare (English) | 111,505 |
| 7. Star & Style (English) | 100,038 |
| 8. Thuglak (Tamil) | 93,976 |
| 9. Femina (English) | 90,400 |
| 10. Anand Mela (Bengali) | 83,530 |

### MONTHLIES

| | |
|---|---|
| 1. Chandamama (Combined) | 734,000 |
| 2. Manohar Kahaniya (Hindi) | 359,522 |
| 3. Vanitha (Malayalam) | 262,053 |
| 4. Competition Success Review (English) | 239,713 |
| 5. Reader's Digest (English) | 200,468 |
| 6. Nandan (Hindi) | 183,803 |
| 7. Maya (Hindi) | 168,355 |
| 8. Filmiduniya (Hindi) | 146,547 |
| 9. Rani Mathu (Tamil) | 134,736 |
| 10. Nutan Kahaniya (Hindi) | 130,644 |
| 11. Filmikaliya (Hindi) | 128,913 |
| 12. Star Dust (English) | 123,170 |
| 13. Kadambini (Hindi) | 121,231 |
| 14. Balarama (Malayalam) | 98,021 |
| 15. Shama (Urdu) | 96,624 |
| 16. Parag (Hindi) | 88,670 |
| 17. Mayura (Kannada) | 86,585 |
| 18. Anandmela (Bengali) | 83,530 |
| 19. Probe India (English) | 82,439 |
| 20. Malaimathi (Tamil) | 80,114 |
| 21. Cine Blitz (English) | 78,912 |
| 22. Shushma (Hindi) | 75,733 |

తెలుగు కళాసమితి (న్యూజెర్సీ)వారి 1985 మినీకథల పోటీలో రు.250/-లు బహుమతి పొందిన రచన

**శివకేశవులు రాష్ట్ర పరిశ్రమల శాఖా మంత్రి రాజోలు రెడ్డి గారి బావమరిదే అయినా, అతను మాత్రం తాలూకాఫీసులో గుమాస్తా గిరీయే వెలగబెడుతున్నాడు.**

అతను మా ఎదురింట్లోనే అద్దెకుండటంతో నాకు అతని గురించి చాలా బాగా తెలుసు.

అతనికి ఆరుగురు ఆడపిల్లలు. మొదటి దానికి పెళ్ళయిన పదిహేను రోజులకే కడుపొస్తే, మొగుడొదిలేశాడు. రెండో దాని కిప్పుడు సంబంధం చూశారు. వచ్చే నెల్లోనే పెళ్ళి. అల్లుడు విజయవాడలో ఏదో బేంకులో ఉద్యోగం చేస్తున్నాడట. కట్నం డెబ్భయ్ వేలని తెలిసి సొమ్మసిల్లిపోయిన మా ఆవిడ అదేదో అంటువ్యాధిలా నన్నూ మూర్ఛ పొగొట్టింది.

నాకుగాని, మా వీధిలో వాళ్ళకి గాని, తెలిసినంత వరకూ శివకేశవులుకి స్థిరచరాస్తుల వంటి/నేవీ లేవు. అలాంటిది నట్టే కట్నమే డెబ్భయ్ వేలయితే, లాంఛనాలు, ఖర్చు కమామిషులు మరో ముప్ఫయ్ అన్నా వేసుకుంటే, మొత్తం లక్ష.

కొంపతీసి లాటరీ లాంటి దేమైనా వచ్చిందా అంటే ఏ పేపర్లోనూ శివకేశవులు పేరు పడ లేదు. పోనీ, బావ సాయం చేశాడా అనుకుంటే-

రాజోలు రెడ్డి తరహాయే వేరు. అతగాడు మా ఊళ్ళో అందరికీ తెలుసు. మొదట్లో బోషాణపు పెట్టంత చెక్క పెట్టె నెత్తిమీద పెట్టుకొని వీధులు తిరిగి, అయిస్‌క్రీమ్‌లు అమ్ముకునేవాడు. పిల్లికి బిచ్చం పెట్టని తత్వం. ఎలా తిరిగిందోగాని అతని దశ, కొన్నాళ్ళకి సంత బజారు సందులో ఓ అయిస్‌క్రీం పార్లర్ పెట్టేశాడు.

అలా అలా గ్రోమోరో, మరేదో వేసిన మొక్కలా రోజు రోజుకీ ఎదిగిపోతూ, చూస్తుండ గానే ఆకురాయివారి పేటలో ఓ డాబా యిల్లు లేపేశాడు. ఆ తరువాత అతని దృష్టి రాజకీయాల మీదకి మళ్ళింది. ఎన్నికలలో నిల బడ్డాడు. ఓడేడు. మళ్ళా నిలబడ్డాడు. మరోసారి ఓడేడు. మూడవసారి మాత్రం మురికి నాడల్నీ, కాలువల్నీ నాటుసారాతో ప్రవహింపజేసే సరికి బంపర్ మెజారిటీతో ఎమ్మెల్లే అయిపోయేడు. మంత్రివర్గ నిర్ణయం జరిగే ముందు రాత్రి, కూతుర్ని పార్టీ ప్రెసిడెంటుకి అప్పజెప్పేసే డంటారు కొందరు. ఆ విషయం ఎంత వరకూ నిజమో నాకు తెలీదు గాని, మొత్తానికి రాజోలు రెడ్డిని కేబినెట్ మంత్రి పదవి వరించేసింది.

అయిదేళ్ళ వరకూ ఢోకా లేని పదవి. దోచేసు కోవటం మొదలు పెట్టేడు. ఖర్మ కాలి ఏ అర్ధరాత్రి పూటో హఠాత్తుగా మంత్రి వర్గం తిరగబడిపోయినా, తను గద్దె మీంచి జారి పోయినా యిబ్బంది లేకుండా ఉండేందుకు గాను, హైదరాబాద్‌లోనే కాక మరో నాలుగైదు పెద్ద పెద్ద నగరాల్లో ఎయిర్ కండిషనింగ్ సినిమా హాళ్ళూ, ఖరీదైన హోటల్ళు కట్టించి పారేశాడు. మంత్రి కాక ముందు మంత్రి కావటానికి అతగాడు ఏం ఖర్చు పెట్టేడో అదే ఖర్చు. అటుపిమ్మట సొమ్ము ఖర్చు పెట్టే విషయంలో 'వన్ వే ట్రాఫిక్' విధానాన్ని పాటించటం మూలంగా అతని కొంపలో బేంకుల తాలూకూ సేవింగ్ స్లిప్పులే కన బడతాయి తప్ప, విత్‌డ్రాల్ స్లిప్పులు కని పించవు.

గత ఏడాది కూతురి పెళ్ళి చేశాడు. ఒక కర్మాగారంలో నాలుగు అదనపు ఆఫీసర్ల పోస్టుల్ని సృష్టించేడు. ఆవిడ పురిటి కొచ్చింది. ఇద్దరు హయ్యరు గ్రేడు ఆఫీసర్లని మీ ఉద్యోగాలు మా కక్కర్లేదు పొమ్మన్నాడు (నమురు తగిలేక రమ్మన్నాడనుకోండి).

అలాంటి రాజోలు రెడ్డి, బావ మరిది కూతురు పెళ్ళి గురించి బేంకు లోంచి అంత పెద్ద మొత్తం తీసి యిస్తాడనుకోవటం వెర్రి తనం. ఉన్నట్టుండి ఆ ఉదయం మా ఆవిడో కొత్త విషయం నా చెవినేసింది.

శివకేశవులు చెఱువుపాలెం అవతల ఉన్న పోరంబోకు స్థలాన్ని అయిదు వేలకి కొన్నాడట. అతనికి అంత డబ్బెక్కడిది? అయినా, వెయ్యి రూపాయిలకైనా ఆ స్థలాన్ని కొనటానికి ఎవరూ ముందుకి రారు. నగరం లోని మురికి యావత్తూ కాలవల గుండా ప్రవహించి వరదలై పారుతుంటుంది ఆ ప్రదేశంలో.

శివకేశవులు ప్రవర్తన నాకు వింతగా అనిపించింది. ఆ మధ్యాహ్నం తాలూకాఫీసులో పంజేసే ఒక మిత్రుడి ద్వారా తెలిసింది, శివకేశవులు కాబూలీవాలా దగ్గర నూటికి పది లెక్కన అప్పుచేశాడన్న విషయం.

అప్పుచేసి పోరంబోకు స్థలాన్ని కొన్న పెద్ద మనిషి లక్ష రూపాయలు పెట్టి కూతురు పెళ్ళి ఎలా చేస్తాడు? నాకంతా మిస్టరీలా అనిపించింది.

పెళ్ళి పనులు మాత్రం నిర్విఘ్నంగా జరిగి పోతున్నాయి. వారం రోజుల నుండీ వీధి ఆడ వాళ్ళు సుందర రామయ్యగారి విశాలమైన వరండాలో మటాలు వేసుకొని బియ్యం, పప్పు దినుసులు ఏరి శుభ్రం చేస్తున్నారు.

పెళ్ళి మరో పది రోజులుందనగా, శివకేశవులు ఇంటి ముందు ఒక జీపు ఆగింది. లోపలి గదిలో కిటికీ ముందు కూర్చొని కాఫీ తాగుతున్న నేను, లేచి వీధిలో కొచ్చి నిల బడ్డాను.

జీపు అద్దాల మీద తెల్లటి అక్షరాలు మెరుస్తున్నాయి. 'గవర్నమెంటాఫ్ ఆంధ్రప్రదేశ్'- జీపు లోంచి నలుగురు దిగేరు. వాళ్ళు చాలా చాలా పెద్ద ఆఫీసర్లు అన్నందుకు నిదర్శనంగా, వాళ్ళ కదలికలోని అణువణువునా హుందాతనం



## పరిచయం

అయిదారేళ్ళుగా రచనా వ్యాసంగంలో వున్నా పత్రికలకు పంపింది తక్కువే. నా రచనలు స్వాతి, ఆంధ్రజ్యోతి, విజయ వగైరా పత్రికలలో వస్తుంటాయి. రచనకి బహుమతి రావటం ఇది రెండవసారి. హృదయాన్ని కదిలించి, ఆలోచన రేకెత్తించే ఏ రచనైనా నా అభిమాన రచనే. నాటికలు రాసి ప్రదర్శింపజేయడం ద్వారా ఆంధ్రప్రేక్షక లోకానికి చిరపరిచితురాలనే. శ్రీవారి ఉద్యోగం రీత్యా ప్రస్తుతం ఖర్గపూర్‌లో నివాసం.

—పుష్పాత్రినాథ్, ఖర్గపూర్

PROBLEM OF THE MONTH : FEB, 1986. (Answer in next moneth issue)

Q : In one day (24hrs) how many times does a digital watch, having only hours and minutes, READ same numbers forwards and backwards ?



# లాజిక్

పుష్పాత్రినాథ్

ప్రతి ఫలిస్తుంది.

తాలూకాఫీసులో శివకేశవులుది ఫైనాన్స్ డిపార్ట్‌మెంటు. వేల కొద్దీ సొమ్ము అందుబాట్లో ఉంటుంది. శివకేశవులుగాని లక్షో రెండు లక్షలో కొట్టేసి ఉంటాడా? ఆ సొమ్ముతోనే కూతురు పెళ్ళి ఘనంగా జరిపించాలనుకుంటున్నాడా? ఇప్పుడు ప్రభుత్వానికా విషయం తెలిసిందా? ఇప్పుడొచ్చిన వాళ్ళు శివకేశవుల్నీ, అతని కొంపనీ సోదా చేస్తారా? ఆ తరువాత పోలీసులు బేడీలు వేసి తీసుకు వెళతారా?

గంట తరువాత లోపలికి వెళ్ళిన ఆ నలుగురూ పైకొచ్చి జీపులో కూర్చున్నారు.

ఆ మర్నాడు ఆఫీసులో తెలిసింది.

శివకేశవులు వెలువుపాలెం అవతల తీసుకున్న స్థలంలో ప్రభుత్వం పైర్ల ఫేక్టరీని నెలకొల్పాలని భావిస్తూందట. కాబట్టి, స్థలాన్ని అమ్మమని అడగటాని కొచ్చారట. శివకేశవులు లక్షకి తగ్గనంటున్నాడట. వాళ్ళు ప్రభుత్వంతో కూడ బలుక్కొని వస్తామని వెళ్ళారట.

ఎంత అదృష్టం! అయిదు వేలకి కొన్న స్థలం, లక్ష ఆర్జించి పెడుతూంది. అదీ ఒక్క నెల రోజుల్లో. అసలు అర్ధంతరంగా ఇలా సొమ్ము కలసి వస్తుందని శివకేశవులుకి ముందే తెలుసా? అందుకే అంత ఖరీదైన పెళ్ళి కొడుకుని బేరమాడి ఉంచుకున్నాడా? ఎవరైనా జోశ్యం చెప్పేరా? అతను నమ్మేడా, అది నిజమయిందా?

ఆ తరువాత తెలిసింది.

శివకేశవులు హైదరాబాదు వెళ్లి రాజోలు రెడ్డిని కలిసి-

"పెద్ద కూతురు బతుకలాగయింది. అయిదో కూతురు ఎదిగి నెలే అయింది. ఆరో కూతురు పరిస్థితి ఇవాళో రేపో అన్నట్టుగా ఉంది. ఇలాంటి పరిస్థితుల్లో రెండో దాన్ని కూడా ఏ చవకబారువెధవకో అంటగట్టేసి ఇబ్బందులు పడే కంటే, కాస్త ఖర్చయినా ఈ సారి గొప్పింటి సంబంధమే చేయాలనుకుంటున్నాను. అందుకు నీ చేయూత కావాలి. నువ్వు సొమ్ము సర్దాలి" అన్నాడట.

'డబ్బా?'- రాజోలు రెడ్డి గక్కుర్రు మన్నాడు.

"కాదన కు బావా, నీకు దణ్ణం పెడతాను" శివకేశవులు చేతులు జోడించేడు.

"ఎంత?"

"లక్ష!"

రాజోలు రెడ్డి గట్టిగా కనులు మూసుకున్నాడు. అర నిముషం తరువాత తెరిచి-

"సంబంధం కుదుర్చుకురా చూద్దాం" అన్నాడు.

ఆ మర్నాడు అతను అసెంబ్లీలో, త్వరలో నిర్మించబోయే పైర్ల పరిశ్రమ గురించి చరిస్తూ-

"ఇది వరకు పాల్వంచలో నెల కొల్పాలని తీర్మానించిన పైర్ల ఫ్యాక్టరీని కొన్ని సాంకేతికమైన ఇబ్బందులమూలంగా, ఫిరంగిపురంలో నిర్మించాలని భావిస్తున్నాం. స్థలం కోసం అన్వేషణ జరుగుతూంది" అన్నాడు.

ఆ వార్త నేను పేపర్లో చదివేను. అయ్యో, ఇదండీ కథ!

తెలుగు కళా సమితి సభ్యత్వం అమెరికా తెలుగులకు నవ చైతన్యం



# భారతంలో మన తెలుగుజ్యోతి.

- కిడాంబి రఘునాథ్

డిసెంబరు 16 నుండి జనవరి 9, 1986 వరకూ అనుకోకుండా ఇండియా వెళ్ళడం తటస్థించింది. ఈసారి చాలా అనుభవాలు జరిగాయి. ఆఖరు క్షణంలో తెలియపరచడం జరిగినా మన తెలుగు కళాసమితి శ్రేయోభిలాషులు సన్మానంతో ఆదరించారు. అక్కడి విషయములు చూచాయగా చెప్తాను.

విజయవాడలో శ్రీ పురాణం సుబ్రహ్మణ్యశర్మ గారిని, ఆంధ్ర ప్రింటర్స్ ఛైర్మన్ శ్రీ K.L.N. ప్రసాద్ గారిని, Managing Director జగదీశ్ ప్రసాద్, Business Manager శ్రీ సత్యనారాయణ గారిని కలుసుకున్నాను. ఈ సారి కూడా కథలపోటీని, వ్యంగ్యచిత్రముల పోటీని వారి చే నిర్వహిస్తున్నందుకు వారు ధన్యవాదములు తెలిపారు. శ్రీ శర్మగారు మరికొన్ని కథలను, చిత్రములను ప్రచురణకై ఇచ్చారు. వారి బ్బాయి, ప్రముఖ చిత్రకారుడు 'నాని' చే మనకు ముఖచిత్రములను గీయించి పంపుతానన్నారు. మద్రాసులోని డా. పప్పు వేణుగోపాలరావు గారి చే నా ఇంటర్వ్యూ చేయించి ఆంధ్రజ్యోతిలో ప్రచురించారు.

హైదరాబాదులో వంశీ కార్యదర్శులు శ్రీ వంశీ రామరాజు పెక్కు కార్యక్రమముల నేర్పాటు చేశారు. డిసెంబరు 26న శ్రీ విద్యానగర్ కల్చరల్ అసోషియేషన్, వంశీ ఆర్ట్స్ థియేటర్ వారి కార్యక్రమములో నన్ను గౌరవ అతిథిగా ఆహ్వానించి డా. సి. నారాయణరెడ్డి, డా. దివాకర్ల వేంకటావధాని, డా. M. కులశేఖరరావు, శ్రీమతి సువర్ణలో దేవి గార్ల సమక్షములో శాలువతో సన్మానం చేశారు. మన కళాసమితి కార్యక్రమములను అడిగి తెలుసుకున్నారు. మళ్ళీ డిసెంబరు 28, 1986 ఉదయం వంశీ వారిచే నడుపబడు ఇంగ్లీషు మీడియం స్కూలు, రేలంగి ఆర్ట్స్ అకాడెమీని చూపించారు. ఈ S.V. రామారావు School లో కేవలం నెలకు 5 రూపాయల fees తో విద్యార్థులకు విద్యాబోధన గావిస్తున్నారు. స్కూలుతోపాటు ఒక Day Care Center కూడా నిర్వహిస్తున్నారు. స్వలాభాపేక్ష లేకుండా స్వచ్ఛంద సేవను జరుపుతున్న సంస్థల్లో వంశీ మొదటిది. ఇక్కడి బాలబాలికలకు కావలసిన Nursery books, Toys మొదలయినవి మనం యిక్కడ పోగుచేసి పంపుతే బాగుంటుందనుకుంటున్నాము. ఫీజు తక్కువయినా స్కూలుకు రిక్షాలో రావడానికి కూడా నోచుకోని విద్యార్థులు వారు. అందుకని 10 మంది పిల్లలు కూర్చునే రిక్షా ఒకటి కొంటానికి 2000 రూపాయలవుతుందట. విరాళాలు సమకూర్చగలుగుతే ఎంతో మందికి సహాయం చేసినట్లవుతుంది. ఆ తరువాత డిసెంబరు 29 ప్రొద్దున వారి రేలంగి ఆర్ట్స్ అకాడెమీ తరఫున నిర్వహిస్తున్న HOMEOpathy Dispensary కి నేను మొదటి పేషంటునయ్యాను. అక్కడ మందుల ఖరీదు 5 పైసలు మాత్రమే. శ్రీ ఆచార్య తిరుమల, ప్రముఖ రచయిత్రి శ్రీమతి వాసిరెడ్డి సీతాదేవి, శ్రీ కాశీనాథుని నాగేశ్వరరావు, శ్రీ ఎల్లోరా గార్లు అక్కడ పరిచయమయ్యారు. అదే రోజున 10 గంటలకు జవా ఫ్రెండ్స్, వంశీ ఆర్ట్స్ థియేటర్స్, త్యాగరాయ గానసభ కలిసి ఏర్పాటు చేసిన పార్వతీ మనోహర్ అన్నమాచార్య కీర్తనలతోపాటు నాకు అభినందన సభ ఏర్పాటు చేశారు. సభకు ఈనాడు chief Reporter శ్రీ వరదాచారి గారు అధ్యక్షత వహించారు. శ్రీ M.V. సుబ్బారావు, డా. వాసా ప్రభావతి గారు, శ్రీమతి భవాని కరల్ గారు, ఆంధ్రప్రభ దినపత్రిక Reporter శ్రీ P.S.R. ఆంజనేయశాస్త్రి గారు, ఎడిటర్ శ్రీ ఎల్లోరా గారు, శ్రీ ఆచార్య తిరుమల గారు, కుమారి వాసిరెడ్డి సీతాదేవి, శ్రీమతి గోవిందరాజు సీతాదేవి, శ్రీ వంశీ రామరాజు గార్లు వేదిక నలంకరించారు. తిరుమలగారు అభినందన పత్రిక నిచ్చారు. శాలువ కప్పి సన్మానం చేశారు. మన తెలుగు కళాసమితి కార్యక్రమములను, మన తెలుగుజ్యోతి నిర్వహణ గురించి, ఇక్కడి మన దైనందిన కార్యక్రమముల గురించి ఉత్తర ప్రత్యుత్తరాలు జరిగాయి. వంశీ సంస్థ ఇక్కడి మన కళాకారులు ఇండియా వెళ్ళినప్పుడు వారి కార్యక్రమములనక్కడ ఏర్పాటు చేయించడానికి సహాయం చేస్తామన్నారు. శ్రీ ఎల్లోరా గారు తమ జానపద సాహిత్య సంపుటాలను బహూకరించారు. వీటితోపాటు శ్రీ శివప్రసాద్ గారిని, స్వరకర్త శ్రీ చిన్నకోట మురళీకృష్ణ గారిని, వ్యంగ్యచిత్రకారులు, హాస్యప్రియ ఎడిటర్ శ్రీ శంకు గారిని వంశీ కార్యకర్తలు MS శర్మ, LVS శాస్త్రి గార్లను కలుసుకోవడం జరిగింది. మొత్తానికి మన కళాసమితి పరిచయం హైదరాబాదులో అద్భుతంగా జరిగింది.

మద్రాసులో రాజాలక్ష్మీ ఫౌండేషన్, Friends circle తరఫున శ్రీ పి.వి. రమణయ్య రాజా గారి [illegible] డా. పప్పు వేణుగోపాలరావు గారి అధ్యక్షతన మైలాపూరు లోని శ్రీనివాస శాస్త్రి హాలులో జనవరి 2న [illegible] పరిచయ సభ జరిగింది. ఆ సభకు శ్రీ వెంపటి చిన్న సత్యం గారు, ఆయన శిష్యులు, శిష్యురాండ్రు, శ్రీ తిరుకొండల రావు గారు, శ్రీ మల్లిక్ గారు, శ్రీ చందూర్ గారు, ప్రముఖ జర్నలిస్టులు శ్రీ బి.యస్.ఆర్. కృష్ణ గారు విచ్చేశారు. సభలో పెక్కుమంది ఇక్కడి విశేషములు గురించిన ప్రశ్నలడిగారు. మన తెలుగు కళాసమితి గురించి కూడా తెలుసుకున్నారు. మరుసటి రోజున ఆంధ్రజ్యోతి దిన పత్రిక ప్రతినిధులు శ్రీ కొమ్మినేని గారు ఇంటర్వ్యూ చేశారు. అందరు కూడా మన పత్రికాభివృద్ధికి తోడ్పడుతామన్నారు. రెండు సంవత్సరములలో మన కళాసమితి మన తెలుగుజ్యోతి ఇంత అభివృద్ధి కావడానికి మీ యందరి అండదండలే ముఖ్యము. మీ యందరి ప్రోత్సాహములో మన సమితి మరింత అభివృద్ధి పొందుతుందని ఆశిద్దాం. పైన కొన్ని పేర్లు మరచిపోయి ఉంటాను క్షమించండి.

> శ్రీ వంశీ ఆర్ట్స్ థియేటర్స్ వారు శ్రీ రాఘవేంద్ర స్వామి కీర్తనలను, శ్రీ చిన్నకోట మురళీకృష్ణ సంగీత సారథ్యంలో శ్రీ పి.బి. శ్రీనివాస్, శ్రీమతి వేదవతీ ప్రభాకర్ లు పాడగా ఒక CASSETTE విడుదల చేశారు. Cassette ఖరీదు \$3. దీని నుండి వచ్చే లాభాలను S.V. రామారావు స్కూలు పెంపుదలకై ఉపయోగిస్తారు. Cassette వలయువారు (201) 463-0876 ని పిలవండి.. అదేవిధంగా శ్రీ బి.వి. పట్టాభిరామ్ గారి HYPNOTISM Tape కూడా మా వద్ద ఉన్నాయి. దాని ఖరీదు కూడా \$3. దీని లాభాలు కూడా స్కూలుకే వెళ్తాయి. వెంటనే పిలవండి.

## TELUGU JYOTHI'S 20 QUESTIONS OF THE MONTH

In this month, Telugu Jyothi provides 20 interesting questions and answers with the intention of improving the general knowledge of readers. Some of them are interesting, some tricky, etc. Readers are requested to contribute to this forum.

-Editor.

1. What do the three initials of ZIP code stand for ?
2. There are 5 rings in the Olympic flag. What do they represent ?
3. Amongst all seasonings (spices), which is the most used ?
4. New York is called "Empire State"; New Jersey is called "Garden State" etc. Which state is called "Ocean State" ?
5. Amongst all 50 States of USA, which is the smallest area-wise ?
6. What was the original name of "7-up" ?
7. Which is the commonest surname in the English speaking world ?
8. Which is the first state of USA ?
9. When did Income tax (I.R.S.) start in USA ?
10. The State of Maine produces 100 millions of what product everyday ?
11. Which period of the year (like, Christmus, Easter) is the most travelled in USA ?
12. Amongst all industries/businesses, which comes first in USA ?
13. Can you guess from what country, tomato has come ?
14. Which is the tiniest primate in the world ?
15. What is 'Denver Boot' ?
16. Which is the world's largest cut gem (topaz) ?
17. Which has more calories - butter or margarine ?
18. Name the four biggest mammals.
19. What is a Rhino's horn made up of ?
20. Which is the best place to see coral reef and tropical fish ?

Answers on page no.30

We are an international bank with a large network of Branches in India and 26 overseas offices in key financial centres in 11 countries including at Manhattan, New York and San Francisco, California, in U.S.A. We offer a range of comprehensive banking facilities including:

*With the best compliments of*

# Bank of India

(A Government of India Undertaking)

**It is the quality of service that makes the difference.**

- **Checking and Savings Accounts (at New York Branch)**
- **Certificates of Deposit including Euro dollar deposits**
- **Remittance Facilities**
- **Support and assistance for promotion of trade, investment, joint venture industries etc., in India and abroad.**

**NEW YORK BRANCH**
Member: FDIC
277 Park Avenue
New York, N.Y. 10172
Telephone: (212) 753-6100

**SAN FRANCISCO AGENCY**
417 Montgomery Street
Suite #1000
San Francisco, California 94104
Telephone: (415) 926-6326

## MATRIMONIALS :

F-01) Alliance invited from Brahmin men for girls aged 27 & 25 years, well educated, immigrants.
Contact : Vice-President, TFAS.

F-03) Alliance invited for a girl 26 years, immigrant.
Contact : Mr. Rao at (212)665-4924.

M-01) Alliance invited for a well educated professional working in NY, 28 years, Caste no bar.
Contact : Vice-President, TFAS.

M-02) Alliance invited for a Kamma gentleman, 31 years , Immigrant.
Contact : Mr. Das at (212)933-1707.

Ram A. Manchi
Vice-President, TFAS
81-31, Baxter Ave, #5D
Elmhurst, NY 11373.

Brother invites correspondence from suitable BRIDEGROOM for his 33 year old SISTER, a Telugu Brahmin Girl, M.Sc.,M.Phil., in Biochemistry, working as a scientist in Central Tobacco Research Institute AND..... a suitable bride for his 30 year old BROTHER, a Telugu Brahmin Boy, an Immigrant and working as an Assistant Professor at the University of Toledo, Ohio. PLEASE CONTACT AT (414) 639-9235. Enquiries are kept confidential. (R-01)

SISTER invites correspondence from suitable bachelors between 28-32 yrs. for an Immigrant girl from Kapu/Naidu community. M.A.,Economics and working as a Research Assistant. Please send particulars with Photo to the Editor, Telugu Jyothi.(R-02)

Correspondence is invited with a returnable phot from Educated South Indian Brahmin girls(24-28) for a Brahmin professional from a respectable family. Send particulars to the Editor, Telugu Jyothi (R-03)

## IMPORTANT ADVT. POLICY FOR MATRIMONIALS

1. Free for members' immediate family including brothers & sisters upto 3 times. Additional inserts at $10 per insert

2. Non-Members are charged at $10 per insert.

3. All enquiries are kept confidential.

Address any questions to the

EDITOR, TELUGU JYOTHI.
Dr. K. Raghunath
1 Woodlake Drive
Piscataway, NJ
08854. 463-0876.
-TFAS TRUSTEES.
Jan. 25, 1986.

BE A TFAS MEMBER - ENJOY THE BENEFITS.


# You have a friend



## FOR YOUR EVERY BANKING NEED

## STATE BANK OF INDIA

NEW YORK BRANCH
460 PARK AVENUE
NEW YORK, NY 10022
PHONE: (212) 371-5600

FLUSHING BRANCH
42-08 MAIN STREET
FLUSHING, NY 11355
PHONE: (212) 445-3900

MEMBER F.D.I.C.

* OUR SPECIALITY – BANKING BY MAIL *

SERVICES OFFERED

INTERNATIONAL BANKING
DEPOSIT ACCOUNTS
LETTERS OF CREDIT
COLLECTIONS
FOREIGN EXCHANGE

CHECKING ACCOUNTS
– Regular
– Business
– Money Market Account

INVESTMENT ACCOUNTS
– Money Market Certificates
– Certificate of Deposit

LOANS
Lines of Credit for
– Individuals
– Business

OTHER SERVICES
– Remittances/fund transfers by drafts, mail transfers and wire transfers

## CONGRATULATIONS TO THE TYA YOUTHS

Telugu Fine Arts Society participated in the Federation of Indian Associations (FIA) Republic Day Celebrations, 1986 FOLK DANCE (CHILDREN) COMPETITION on 1/26/86 for the FIRST TIME. We are proud to inform that the following group WON the coveted FIRST PRIZE. The dance was directed by Mrs. Krishna Dayanidhi & Mrs. Vijayalakshmi Chimmiri. TFAS congratulates the youth and commends the parents for their support and encouragement.



Ms. SRIREKHA DAYANIDHI (13 YRS.) Ms. SASHIKALA DAYANIDHI (8 YRS.)



Ms. BHARATI PRIYADARSHINI CHIMMIRI (11 YRS.)



Ms. SANGEETA TEMBURNI (14 YRS.)



Ms. MARY PREMALATHA MALLAVARAPU (11 YRS.)



Ms. BINA GOPAL NAIR (12 YRS.)



Ms. BINDU GOPAL NAIR (6 YRS.)

*Congratulations Winners.*


# LAKSHMI PALACE

HOUSE OF QUALITY PRODUCTS
103 ROUTE 46 WEST, FAIRFIELD, NJ 07006
NEAR THE PARKING LOT OF DISCOUNT LIQUOR

## SALE తగ్గింపుధరలు

చైనా సిల్కు చీరలు ........................ $ 7.99
ముత్యాల దండలు ........................ $ 9.95
ఫగడాల దండలు (మంచి రంగువి) ...... $ 12.00
CRYSTALS ... (One Gross) ...... $ 3.90
సరిక్రొత్త తెలుగు సినిమాలు (FOR ONE DAY) ... $ 0.99

కరివేపాకు, ఇతర తాజాకూరలు, పచారీ సామానులు, దినుసులు, సరసమైన ధరలకు 'సేల్ (SALE)' లో వున్నవి.

పాఠకులకు శుభాకాంక్షలతో
నమస్తే

STORE HOURS: WEEKDAYS 5-8 P.M. SAT. 12-6 P.M. SUN. 12-5 P.M

(201) 227-3564



CORALS, PEARLS, JADE, CRYSTALS
TURQUOISE AND COSTUME JEWELRY
AT DISCOUNT PRICES

## NEETHA CORALS

IMPORTER

CALL : NEETA ACHARYA
TEL 718-779-2947
34-36, 70 TH STREET
JACKSON HEIGHTS, NY 11372

* 4 BLOCKS FROM SAM & RAJ *
* 2 MILES FROM HINDU TEMPLE VIA NORTHERN BLVD *
* OPEN 7 DAYS BY APPOINTMENT
* MAIL ORDERS WELCOMED

# గృహ ప్రవేశము

- శ్రీమతి అలివేలు మంగ శాస్త్రి
EAST BRUNSWICK, NEW JERSEY.

తెల్లవారు ఝాముదనగా, ఎవరో కుదిపి లేపినట్లుగా, అనిపించడముతో మాలతి ఉలిక్కిపడి వెంటనే పక్క మీద లేచి కూర్చున్నది. ఏమైనదా అని కళ్ళు నులుముకుని, గది నలుమూలలా చూసింది. పక్కనే మంచము మీద పడుకున్న కేశవరావు గారు శృతి బద్ధముగా తారాస్థాయిలో గుర్రుపెడుతూ నిశ్చింతగా నిద్రపోతున్నారు. బయట వర్షము ధారాపాతముగా పడుతోంది. మధ్య మధ్య ఈ గురకకు లయ కలుపుతూ ఉరుములు, మెరుపులు తాళం వేస్తున్నట్టుగా ఉన్నాయి. మాలతి పక్కమీదనుంచి లేచి కిటికీ తలుపులు తెరచి బయటకు చూసింది. ఆకాశమంతా చెయ్యి తిరిగిన చిత్రకారుడు గీచిన మోడర్న్ ఆర్ట్ పెయింటింగ్ లా కనిపించింది. టైము చూసే సరికి తెల్లవారి ఒందున్నర గంటలయింది. ఎప్పుడు తెల్లవారుతుందా? ఎప్పుడు క్రొత్తయింట్లోకి అడుగు పెడతామా అనుకుంటూ, జరపవలసిన గృహప్రవేశ సన్నాహాల గురించిన ఆలోచనలలో సతమతమవుతున్న మాలతికి, ఇంత గల్లంతు జరుగుతున్నా, ఉలకకుండా పలకకుండా, నిశ్చింతగా నిద్రపోతున్న భర్త మీద ఈర్ష్య, కోపాలు అమాంతంగా ముంచుకొచ్చాయి. ఒక్క అంగలో దగ్గరకు వెళ్ళి "ఏమండీ! ఏమిటా మొద్దు నిద్ర! మీరూనూ, ఇవ్వాళ పెందరాళే బయలుదేరి క్రొత్తయింటికి వెళ్ళి పాలు పొంగించి రావాలి. గుర్తుందా?" అంది. మాలతి మేలుకొలుపుతో కేశవరావుగారి నిద్రమత్తు ఎక్కడిదక్కడ మంచు కరిగినట్టు కరిగిపోయింది! "అందుకే కదా! నిన్న అలారం పెట్టింది" అని ఛలోక్తి విసిరారు. ఆ యింట్లో అందరికీ ఆయన గురక అలారంగా పని చేస్తుంది. "సరేలే కానీ, ముందర వెళ్ళి పిల్లల్ని లేపకూడదూ, నా మీద దండెత్తక పోతే!" అన్నారు. "ఆc... వాళ్ళు మీకు మించిన కుంభకర్ణులు" అంటూ మాలతి పిల్లల గదిలోనికి వెళ్ళబోయింది. అప్పటికే వాళ్ళ సంభాషణ అంతా విన్న కూతురు సరోజ, కొడుకులు మధుసూదన్, శ్రీధర్ లు పక్కమీద పడున్న హెడ్ ఫోన్స్, టేపులు పక్కకెందకు తోసి, అమ్మ మూడ్ లో లేదని తెలిసి, చప్పున వెళ్ళి, మొహాలు కడుక్కుని తయారు కావడం మొదలెట్టారు. మాలతికి గతమంతా సినిమా రీలల్లే బుర్రలో తిరగడం మొదలెట్టింది.

కేశవరావుగారు యిల్లు కొనుక్కోవాలనే ప్రయత్నం ఏడాది నుండి సాగుతూనే వుంది. కానీ, ఏ ముహూర్తాన యిల్లు కొనుక్కోవాలని మొదలెట్టారో అన్నీ విఘ్నాలే. మొదటసారి యిల్లు నచ్చి అంతా అయింది కదా అనుకునే సమయానికి ఎవరో వచ్చి గద్దలా తన్నుకుని వెళ్ళిపోయారు. రెండో మాటు బేరం కుదిరింది కదా అనుకునే సరికి, ఆ యింటావిడకి పైత్యపు గుబులు పుట్టి హిరణ్యాక్షవరాలన్నీ పెట్టి, చివరికి "అమ్మను" అని భీష్మించుకుని కూర్చుంది. రెడ్డొచ్చె మొదలెట్టు అన్నట్టు ఆ రోజు ఆదివారం ఎప్పటిలాగానే కేశవరావు దంపతులు "ఈ రోజైనా ఏదో ఒక యింటిని ఖాయం చేసుకుని తీరుదామనే" పట్టుదలతో, పెందరాళే పనులన్నీ ముగించుకుని, యింటివేటకు బయటకు పడ్డారు. 57 అని నంబరు వ్రాసివున్న ఇంటిదగ్గర కారు ఆగింది. ఇంటి నంబరు చూస్తూనే కేశవరావుగారు ముఖం చాటంత చేసుకుని, అతి సంబరంగా, "చూశావోయ్! ఈ యింటి నంబరు నా లక్కీ నంబరు తెలుసా? ఈ యిల్లు మనకు తప్పకుండా వచ్చుతుంది" అని అంటూ తాళం తీసి అందరూ యింట్లోకి అడుగుపెట్టారు. మాలతికి ముందర వంటగది చూసుకునే అలవాటు. అందుకని అందరూ అక్కడికే దారితీసారు. వంటగదిలోని పరికరాలన్నింటినీ పరిశీలిస్తూ, దొడ్డివేపు కూడా చూద్దామని తలుపు తెరిచేసరికి, ఏ మూల కూర్చుని వున్నదో, ఛడీ చప్పుడు లేకుండా, ఓ చిన్న సైజు గుర్రమంత కుక్క, అర్ధరాత్రి ఇంట్లో జొరబడ్డ దొంగలను పట్టుకునేందుకన్నట్టుగా పరుగెత్తుకుంటూ మీద మీదకూ వచ్చి అరుపులంకించుకున్నది. దాని రూపం చూసేసరికి కేశవరావు దంపతులకు పై ప్రాణాలు పైనే పోయినంత పనై, కొద్ది నిముషాలు నోటమాట లేకుండా స్థాణువుల్లాగ నిలబడి పోయారు. "ఏం మనుషులండీ వీళ్ళు! వుత్త అడవిమనుషుల్లాగ వున్నారు. కుక్క వున్నదన్న సంగతి చెప్పకుండానే ఇంటి తాళాలు యిచ్చి పంపించారు" అంటూ మొహానికి పట్టిన చెమటను తుడుచుకుంటున్న మాలతిని, "నువ్వు యిప్పుడు అట్లే మాట్లాడకే బాబూ! వాలు కదుపుతే అమాంతం మీద పడేందుకు బాక్సరల్లే సిద్ధంగా నుంచుంది" అని కేశవరావుగారు మాలతికి రహస్యం చెబుతున్నట్లుగా హెచ్చరించారు. అందరూ పది నిముషాలపాటు పంచప్రాణాలు గుప్పెట్లో పెట్టుకుని కుక్క హోల్డప్ లో వుండిపోయారు. ఇంతలో వాకిట్లో కారాగి, ఎవరో వస్తున్న అలికిడయింది. "అదిగో, ఇంటివాళ్ళు వచ్చినట్లున్నారు" అన్నారు వూపిరి తీసుకుంటూ కేశవరావుగారు. ఆ మాట వినగానే మాలతికి 10 మిలియన్ డాలర్ల లాటరీ వచ్చినంత సంతోషం కలిగి ఏనుగంత బలం వచ్చేసింది. "ఇక తొందరగా పదండి. బ్రతికుంటే బలుసాకు తినవచ్చు" అని అంటూ మాలతి వెనక్కి తిరిగి చూడకుండా వెళ్ళి కారులో కూర్చుంది. ఛడీ చప్పుడు కాకుండా ఆవిడ్ని అనుసరించారందరూ. "ఈ యింటి నంబరు మీ లక్కీ నంబరు అని సంబరపడ్డారు. అది తిరగేసి జరిగింది." అంది మాలతి. "అది నా లక్కీ నంబరు కనుకనే ఇవ్వాళ ఆ కుక్క మనపైన పడి మనల్ని ఫలహారం చేయకుండా వదిలేసింది." అన్నారు కేశవరావుగారు ధీమాగా.

ఎలాగయితేనేం, అనుకున్నట్లుగా ఆ రోజున ఆఖరిసారిగా ఓ యింటిని చూసి, ఖాయం చేసుకుని కొనేసారు ఆ దంపతులు. కొనడమే తరువుగా మాలతి, కొత్తయింటి గృహప్రవేశానికి తారాబలము, చంద్రాబలము చూసి తానే సుముహూర్తము నిశ్చయం చేసింది. కేశవరావు గారికి, యిటువంటి వాటిని గురించి చూసే శ్రద్ధగానీ, చేసే ఓపికగానీ, లేవు గనుక, విస్సన్న చెప్పిందే వేదమని తల వూపేస్తూవుంటారు.

మాలతి, గతంలో జరిగిన దాన్ని గురించిన ఆలోచన నాపి, ముందు జరుపవలసిన కార్యక్రమాన్ని గుర్తు చేసుకుంది. కొత్తయింట్లోకి గృహప్రవేశమవ్వాలంటే, దేముడి ఫోటో పట్టుకుని, మేళ తాళాలతోటి వెళ్ళే ఆచారం అనుసరించి అలాగే జరపాలని మాలతి కోరిక. కానీ, అంత యథా విధిగా జరుపగలిగిన సదుపాయం లేదు గనుక, దాన్నే కొద్ది సవరణ చేసి, ఇంట్లో వున్న వాళ్ళనే ఉపయోగించి పని కానియ్యాలనుకుంది మాలతి. కార్లో రేడియో క్యాసెట్టు వేదమంత్ర పారాయణ చేస్తూంటే, కేశవరావు గారు పూలమాలతో అలంకరించిన సీతారాముల వారి ఫోటో పట్టుకుని కూర్చోవాలి. మాలతి గంగాజలంలో వున్న పాత్రను పట్టుకుని

## గృహప్రవేశము .... (12వ పేజీ తరువాయి)

ప్రక్కనే వుండాలి. సరోజ పువ్వుల పళ్ళెం పట్టుకుని, పువ్వులు చల్లుతూ వుండాలి. ట్రాన్సిస్టర్ ద్వారా సన్నాయి వాద్యం వస్తూంటే, దాన్ని పట్టుకుని శ్రీధర్ క్రొత్త యింటిలోనికి ప్రవేశించాలి. మధుసూదన్ మంచి శకునం చూసి కారు బయలుదేరేటట్లు చూడాలి. ఇవీ ఏర్పాట్లు. అందరూ ఎవరి పనులు వారు చేసేటట్లు సిద్ధంగా వున్నారు. అందరూ కారు ఎక్కి బయలుదేరుతూండగా ఇద్దరు అమెరికన్ ముసలి దంపతులు అదే సమయంలో ఎదురొస్తుండడం చూసి "ఏమి! నా భాగ్యమూ!" అనుకుని, సాక్షాత్తూ పార్వతీ పరమేశ్వరులే ఎదురొచ్చారని ఎగిరిపడంత సంబరం చేసింది. తీరా వారు దగ్గరకు వచ్చేసరికి ఇరువురి చేతుల్లోనూ రెండు పిల్లికూనలు. మాలతికి అద్భుతమైన భోజనం చేస్తూంటే పలుగురాయి పంటికి తగిలినట్లుయింది. పార్వతీ పరమేశ్వరులుగా వూహించుకున్న ఆ దంపతులు పాపాల భైరవులుగా కనిపించేరు. ఈ మాటంటే, అందరూ నవ్వడమే కాకుండా, తనకు చాదస్తం ఎక్కువయిందంటారని, పాపం మాలతీ తనకు తానే మనస్సు కుదుటపర్చుకుని మధుని కారు పోనివ్వమని చెప్పినది.

క్రొత్తయింటికి చేరే సమయానికి, మాలతి అనుకున్నట్లుగానే వర్షం తగ్గి సూర్యరశ్మి వచ్చింది. ఆహ్వానించిన మిత్రులంతా గృహప్రవేశపు వేళకు హాజరైనారు. సింహద్వారం వద్ద కేశవరావుగారు కొబ్బరికాయకొట్టి ఇంట్లోకి ప్రవేశించారు. మిగతా వారందరూ ఆయనతో పాటు లోనికెళ్ళారు. మాలతి హడావుడిగా వచ్చి "ఎక్కడి వారంతా అక్కడే వుండండి, ఫోటోలు తీయించుకోవాలి. మరి మీ వారందరికీ ఘనంగా చూపించుకోవద్దూ! మా గృహప్రవేశానికి ఎంతమంది వచ్చారో చూడమనే." ఫోటోలు, భోజనాలు అయ్యాక ఎక్కడివారక్కడికి వెళ్ళిపోయారు. మరునాడు మాలతి తీరుబడిగా పెరట్లో చెట్ల మధ్య కుర్చీ వేసుకుని కూర్చుని, "అమ్మయ్య, ఎన్నాళ్ళ తర్వాత నవనవలాడే రంగు రంగుల చెట్లను, స్వచ్ఛమైన వాతావరణాన్ని చూడగలిగాను" అని వూపిరి పీల్చుకున్నది. చెట్లమీద రకరకాల పిట్టలు, వింత వింత ధ్వనులు చేస్తూ, ఎగురుతూ, ఇష్టమొచ్చిన చెట్టుమీద గూళ్ళు కట్టుకుంటూ, తీరిక లేనట్లూ పరుగులు పెడుతున్న పక్షులను చూస్తూంటే "ఆహా! ఎంత హాయి ఈ బ్రతుకులు". ఎన్ని గూళ్ళు కట్టుకున్నా, ఎవరికీ టాక్సులూ, మార్ట్‌గేజీలు ఏ చెయ్యక్కర్లేదు కదా. ఇళ్ళు శుభ్రం చేసుకునే బాధ అంతకన్నా లేదు. బ్రహ్మాండమైన జీవితాలు." అని స్వగతం చెప్పుకుని వెచ్చని సూర్యరశ్మి వంటికి తగులుతూంటే, బరువుగా కళ్ళు మూసుకుని, రాబోయే పండుగకు ఏ రకం పట్టుచీర కొనుక్కుంటే బాగుంటుందోనని ఆలోచిస్తూ, చిన్న కునుకు తీయసాగింది మాలతి.




*"You Only Need Experience, Established and Reliable Travel Service When You Fly, Why Not Try Us."*

FOR ALL YOUR DOMESTIC & INTERNATIONAL TRAVEL NEEDS PLEASE CALL

**RAMESH SAKARIA**

**FUTURES TRAVELS INC.**

IATA ATC

Complete Travel Service
260 5th Ave., Suite 1206, NYC, NY 10001
Office (212) 532-2180 • Res. (212) 343 1379 eve.
Remember to Call Futures for Your Trip to Florida this Summer for Motel Accomodation

VRD SYSTEMS

CONSULTANTS

SPECIALIZES IN

IMS
CICS
IDMS

13 AGATHA DRIVE
EDISON
NEW JERSEY 08817
(201) 287-2189

# PERFECT QUESTIONS AND PERFECT ANSWERS

PANDIT **Venkat N. Kanumalla**, FLUSHING, N.Y.

Q: What makes one learned? A: The study of the Scripture
Q: How can one attain greatness? A: By practising Ascetic Austerities
Q: Who is a man's best companion? A: His steady intelligence
Q: How can intelligence be acquired? A: By serving the old and wise
Q: What is heavier than the earth? A: The mother
Q: What is higher than the heavens? A: The Father
Q: What is fleeter than the wind? A: The mind
Q: What is more numerous than the stars? A: The thoughts
Q: What is the highest refuge of virtue? A: Liberality
Q: What is the highest refuge of fame? A: Gift
Q: What is the highest refuge of heaven? A: Truth
Q: What is the highest refuge of happiness? A: Good behaviour
Q: What is the best of all things that are praised? A: Skill
Q: What is the most valuable of all possessions? A: Knowledge
Q: What is the most valuable of all gains? A: Health
Q: What is the best of all kinds of happiness? A: Contentment
Q: What is the highest duty in this world? A: To obstain from injury to all
Q: What is the essential feature of forgiveness? A: Enduring Enemity
Q: What is shame? A: Withdrawing from all unworthy acts
Q: What is real Knowledge? A: Knowledge of divinity
Q: What is mercy? A: Wishing happiness for all
Q: What is simplicity? A: Equanimity of the heart
Q: What enemy is invincible? A: Anger
Q: What disease is incurable? A: Covetousness
Q: What is patience? A: Subjugating the senses
Q: What is wickedness? A: Speaking ill of others

[CONTD. P. 15]

INVESTING IN STOCKS, BONDS & TAX SHELTERS

RAM KOLLURI

CERTIFIED FINANCIAL PLANNER

**CAN HELP YOU TO CONSTRUCT AND MANAGE AN INVESTMENT PORTFOLIO TO SUIT YOUR FINANCIAL OBJECTIVES.**

PLEASE CALL (609) 683-4488

KOLLURI FINANCIAL CONSULTANTS, INC.
234 NASSAU STREET, PRINCETON, NJ 08542.

SOME MORE PERFECT QUESTIONS AND PERFECT ANSWERS ( CONTINUED FROM PAGE NO. )

Q: When does a man cease to live, even though he breathes?
A: When he does not offer anything to gods, guests, servants and the departed forefathers (Pithru's or Manes)

Q: What is it, controlling which will never lead to regret?
A: Mind

,renouncing which ,makes one ageeable?
A: Pride

,one becomes wealthy?
A: Desire

,leads to no regret?
A: Wrath

,makes a man happy?
A: Avarice

Q: What is tranquility?
A: True tranquility is that of the heart.

Q: What is ignorance?
A: Not knowing one's duties

Q: Who is an honest man?
A: He, who desires the good of all.

Q: What is idleness?
A: Not discharging one's duties.

Q: What is grief?
A: Ignorance.

Q: What is the most wonderful thing in the world?
A: Every minute we see thousands and thousands embracing death. In spite of that, we tend to believe that we are going to be permanent and immortal and indulge in sin and forget the Lord. What else is more wonderfulthan this.

P.S. The above questions are only some put to Dharmaraja, the eldest of Pandavas by the God of death, Yama.

--- Venkat N. Kanumalla.

THE ABOVE ARE SOME QUESTIONS ABOUT OUR RELIGION. DR. KANUMALLA WILL ANSWER ANY OF YOUR QUESTIONS. IF YOU ARE INTERESTED IN ANY TOPICS PLEASE WRITE TO US. WE WILL TRY TO BRING IT TO HIS ATTENTION - EDITOR.


# INDIA BAZAAR

FOR FINEST INDIAN GROCERIES & LATEST TELUGU VIDEO MOVIES

VISIT US AT

## INDIA BAZAAR

NEW YORK
42-65 Main St., Flushing, N.Y. 11355
(718) 358-5252
OPEN 7 days 10:00 AM to 7:30 PM

NEW JERSEY
170 South Main St., Metuchen, N.J. 08840
(201) 549-8444
Tue-Fri 2:30 PM-7:30 PM
Sat-Sun 11:00 AM-7:30 PM (Monday closed)

204 Hudson St., Hoboken, N.J. 07030
(201) 653-8116
Mon-Fri 4:00 PM-8:30 PM
Sat-Sun 10:00 AM-7:30 PM

## GANESH GROCERIES

72-26 37th Ave., Jackson Heights, N.Y. 11372
(718) 458-7100
OPEN 10:00 AM to 7:30 PM, closed Tuesday

42-75 Main Street, Flushing, N.Y. 11355
(718) 961-9311
OPEN 10:00 AM to 7:30 PM, closed Monday

***COME TO OUR STORES WHERE QUALITY COUNTS MORE AND COSTS LESS***

**Mail orders shipped everyday by UPS/cod**

# GANESH GROCERIES

# మాయా వినోదం

## మాజిక్కు

బి.వి. పట్టాభిరామ్

(కృతజ్ఞతలతో)

[గపోయినవెల యీ శీర్షిక క్రింద ట్రిక్కుల పొరపాటు పడింది. అందుకు క్షంతవ్యులము. —సం॥]

## టెలిపతీ అంటే ఇంతేనా

ఒకసారి హెన్రీ గార్‌ఫెన్ అనే ప్రముఖ ఇంద్రజాలికుడు ఒక కాలేజీలో ప్రదర్శన ఇచ్చారు. ప్రదర్శనానంతరం ఒక విద్యార్థి వచ్చి తనకు ఇంద్రజాలంమీద ఉండే అభిమానాన్ని వ్యక్తంచేసి, తనకు ఈ విద్యలో కొంత ప్రవేశం ఉందని తెలిపి, మేజిక్ను పూర్తిగా నేర్పమని అడిగాడు. అపుడు గార్‌ఫెన్ అతనితో "నీకు వచ్చిన వాటిలో నచ్చిన అంశాన్ని చూపించు, దాన్నిబట్టి నిర్ణయిస్తాను" అన్నాడు. అప్పుడు ఆ కుర్రాడు తన జేబులో నుండి 4 రంగు పెన్సిళ్ళను తీసి, టెలిపతికి చెందిన అయిటమ్ అనీ, దీనిలో బాగా తర్ఫీదు పొందాననీ చెప్పి, వాటితో ఒక అయిటమ్ చేసి చూపించాడు. దాంతో అంత పెద్ద మెజీషియన్‌కూడా తికమకపడి మళ్ళీ చెయ్యమని చెప్పాడు. అతను చేశాడు కానీ అర్థం అవలేదు. అలా చాలా సార్లు ఆ అయిటమ్‌ని చేసి చూపాడు ఆ విద్యార్థి. గార్‌ఫెన్‌కు అంతా అగమ్యగోచరంగా కనపడి, ఆ విద్యార్థిని తన శిష్యుడుగా చేర్చుకుంటానని ప్రమాణంచేసి, అప్పటికప్పుడే కొన్ని చిన్న చిన్న అంశాలు నేర్పి, పెన్సిళ్ళ రహస్యం తెలుసుకున్నాడు. అంత తికమక పరచిన అంశమే ఇది.

నాలుగు వేరువేరు రంగులుగల పెన్సిళ్ళు, ఒక తెల్లకాగితం తీసుకుని ప్రేక్షకులలో ఒకరికి ఇచ్చి, మెజీషియన్ వేరే గదిలోనికి వెళ్తాడు. వెళ్ళే ముందు వారితో "ఇందులో మీకు ఇష్టమయిన రంగు పెన్సిలుని తీసుకుని ఈ తెల్లకాగితంమీద మీ ఇష్టంవచ్చిన భాషలో మీ పేరు వ్రాసి, తిరిగి నాలుగు పెన్సిళ్ళనూ టేబుల్‌మీదకానీ, ఒకగ్లాసులోకానీ ఉంచమని చెప్తాడు. వారు అ విధముగా వ్రాసి మెజీషియన్‌ని పిలుస్తారు. అతను వచ్చి ప్రతి పెన్సిలునూ ఒకసారి తన నుదుటిమీద వుంచుకొని, ఆ తర్వాత మీరు ఏ పెన్సిల్‌తో వ్రాశారో చెప్తాడు. వెంటనే మీరు వ్రాసిన పేపరుచూస్తే అదేరంగుతో వ్రాసి ఉంటుంది. ఇది ఎన్నిసార్లయినా చెయ్యవచ్చు. ఇందులో ఏ మర్మమూలేదు.

దీని రహస్యము చాలా చిన్నదయినా ఎంతో విలువగలది. పెన్ను మాదిరిగానే ప్రతి పెన్సిలుకి ఒక "కేప్" (మూత) ఉంటుంది కదా! దానికి జేబులో పెట్టుకున్నపుడు పట్టి ఉండే ఒక పాయింటు కూడా ఉంటుంది. ఈ



కేప్‌లు మామూలుగా స్టెనోగ్రాఫర్స్ వాడుతూ ఉంటారు. ఈ విధంగా నాలుగు పెన్సిళ్ళు తీసుకొని వాటికి ఈ కేప్‌లు ఉంచాలి. ఇక్కడే అసలు రహస్యం ఉంది. ఈ కేప్‌ను తగిలించినపుడు, దాని పాయింటును పెన్సిల్‌మీద ఉండే కంపెనీ పేరుకు ఎదురుగా వచ్చేలా ఉంచి, వాటిని ప్రేక్షకులకు ఇచ్చి మీరు బయటకు వెళ్ళాలి. వాళ్ళు నచ్చిన రంగు పెన్సిలుతో వ్రాసి, తిరిగి కేప్ తగిలించేటపుడు మామూలుగా పెడతారు. ఇదే మీ విజయానికి కారణం. మీరు మామూలుగ, వాళ్ళు పిలిచిన తరువాత వచ్చి, ఒక్కొక్క పెన్సిలూ తీసి, నుదుటిమీద పెట్టుకున్నట్లుగా నటిస్తూ, ఆ సమయంలో పేరు కెదురుగా పాయింటు ఏ పెన్సిలుకు లేదో అదే వారు రాయడానికి సెలక్టు చేసిన పెన్సిలుగా చెప్పి వారికియ్యండి. విజయం మీదే.

ఈ అంశంలో ప్రేక్షకులు అనుమానించడానికి ఏమాత్రమూ ఆస్కారం లేదు. పైగా మీరు పెన్సిలును గుర్తించడానికి కావలసినంత వ్యవధి ఉంటుంది. ఈ అయిటమ్ చేయడంలో నూటికొక్కసారి పొరపాటు పడవచ్చు. అలాంటి సందర్భాలలో వారితో "మీరు పేరు సరిగ్గా వ్రాయలేదు. మళ్ళీ దయచేసి వ్రాయండి" అని కబుర్లుచెప్పి మళ్ళీచేయించవచ్చు. పాయింటును గమనించేటపుడు వాళ్ళు మిమ్మల్ని కనిపెట్టకుండా జాగ్రత్తపడాలి. ●

### స్టే ఆర్డర్

ఒక గవర్నమెంటు ఆసుపత్రి అధికారి డ్రైవరు లైసెన్సుల ఆఫీసుకు ఒక లేఖ రాశాడు. దాని సారాంశం యిది. "ఆస్పత్రిలో పడకలు ఖాళీ లేవు. దయచేసి కొన్నాళ్ల పాటు కొత్త లైసెన్సులు మంజూరు చేయవద్దు."

### కోణార్కులు

ఒంపులు తిరిగిన అమ్మాయిలకు పలుకోణాలనుంచి ఆకర్షించడానికి అవకాశం వుంటుంది.

మంచి వస్త్రం దేన్నైనా కోస్తుంది. ముఖ్యంగా భర్తల బ్యాంకు ఖాతాలను.


SHAMIANA

SHAMIANA SWEET CENTER
DIV. OF MAYA OVERSEAS FOOD INC.

72-27 37TH AVE.
JACKSON HTS. N.Y. 11372.

SWEETS,SNACKS & SAVOURIES OF INDIA AND PAKISTAN

CONTACT MRS. MODI FOR SPECIAL PRICES ON BULK PACKINGS OF SWEETS, SAMOSAS(ALL TYPES), AND OTHER SAVOURIES FOR TFAS READERS.

(718) 458-8512

MAIL ORDERS PROMPTLY EXECUTED.

Krishna M. Vempaty
ATTORNEY AND COUNSELLOR AT LAW

All legal services including Discrimination, Real Estate, Wills, Estates Accidents, Family Law & Immigration

BACHELOR OF LAWS (OSMANIA)
MASTER OF LAWS (OSMANIA)
MASTER OF COMPARATIVE LAWS (PENNSYLVANIA—IVY LEAGUE)
FORMERLY OF THE DELHI LAW FACULTY

1123 BROADWAY
ROOM 302
NEW YORK, NY 10010
(212) 242-3333

AN APPEAL FOR DONATIONS FOR THE LEGAL EXPENSES OF AN INDIAN WOMAN IN DISTRESS.

Background: PADMA IYER was married Rao Bobba, a professor in Staten Island Community College in 1976. The couple divorced in 1977. Padma was forced to go back to India. Bharat, the child born to the couple was taken to India by Rao and left in the care of his relatives and in 1983, Bharat was brought back to U.S.A. Rao started reconciling with Padma and was in regura correspondence with her. However, before anything could be done Rao passed away in the summer of 1984. Rao's friend and colleague Thomas Prapas took temporary custody of Bharat upon Rao's death. When Padma received the news of Rao's death, she tried to find out the whereabouts of Bharat, but as per Padma, Thomas Prapas did not communicate withher. Instead, he filed for guardianship and custody of Bharat in the Staten Island Probate court. In January, 1985, when Padma finally received information from the Probate Court she immediately came to the United States, and raising necessary finances with great difficulty she got backher son Bharat, and went back to India with him. She stayed in US for 2 months.

Padma never remarried and works as a teacher in an english medium school.

However, Thomas Prapas, unable to get custody of Bharat in Probate Court, moved to the Family Court in Staten Island. In December of 1985, the Family Court of Staten Island awarded the custody of Bharat to Thomas Prapas. Traditionally, the life of a Hindu mother revolves around her children and family. The decision of the family court is being appealed which involves huge expense. A lawyer is already appealing the case.

WE APPEAL TO YOU FOR YOUR GENEROUS CONTRIBUTIONS AND SUPPORT TO THE CHILD AND THE MOTHER UNITED. Your contributions could be addressed to TFAS with a memo indicating Padma's defense fund. Address: TFAS, 77 Hillcrest Avenue, Morristown, NJ 07960.

---

శ్లో॥ శర్వరీ దీపకశ్చంద్రః ప్రభాతో దీపకోరవి।
త్రైలోక్య దీనకోధర్మ స్సుపుత్రః కులదీపతః॥

తా. చంద్రుడు రాత్రిని ప్రకాశింపచేయును, సూర్యుడు పగటిని ప్రకాశింపచేయును, ధర్మము మూడులోకముల ప్రకాశింపజేయును. సుపుత్రుడు కులమును ప్రకాశింపజేయును.

శ్లో॥ సబంధురోహి తేషు స్స్యాత్సపితాయస్తు పోషకః।
ససఖాయత్ర విశ్వాస స్సభార్యా యత్రనిర్వృతిః॥

తా. హితము కోరినవాడే బంధువు, పోషించినవాడే తండ్రి, విశ్వాసముగలవాడే మిత్రుడు, సుఖింపజేయు నట్టిదే భార్యయగుట.


# SAVE TAXES

CONSULT

**DAMA VENKAIAH**

FOR

- Tax Planning
- Accounting Services
- Tax Preparation
- Audit Representation
- IRA/KEOGH Plans
- Personal Financial Planning
- Deferred Annuities
- Tax Advantaged Investments
- Income Splitting Devices
- Estate Tax Planning

**FINANCIAL SERVICES**

**(212) 359-7384**

**(212) 762-7173** 01845 1284

LOW COST QUALITY TERM PLANS

$100,000 INSURANCE

| MALE AGE | NO CASH TERM | LEVEL PREMIUM CASH VALUE TERM Premium | Age 65 CASH |
|---|---|---|---|
| 25 | 121 | 443 | 161,000 |
| 30 | 124 | 513 | 105,000 |
| 35 | 129 | 649 | 75,000 |
| 40 | 164 | 992 | 72,000 |
| 45 | 245 | 1371 | 57,000 |

NO COST PERMANENT INSURANCE

*Pay only 7/8 years
*Have full protection all along
*Get 3 to 4 times money back at 65
*Annual Premium $942 and up.

call DAMA VENKAIAH, (718) 762-7173
(718) 961-3654

NORTHWESTERN MUTUAL LIFE
QUIET COMPANY, MILWAUKEE, WISCONSIN

# సంగీతోత్పత్తి (తరువాయి భాగం)

రచన: రాజీ అంబు, న్యూయార్క్

## తాళము

రాగము, తాళము మన కర్ణాటక సంగీతము యొక్క ప్రాణములు. తాళము అనగా సంగీతమును కొలుచు బద్ద. ఒక వస్త్రమును అర్ధ గజము, పావు గజము, రెండు మూండు గజములని ఎటుల కొలుతురో, అటులనే సంగీతమును గూడ చాలా రకములయిన తాళములచే దానిని వేరు వేరుగా కొలుచుచున్నాము. తాళములు ఏడు, ముప్పది అయిదు, నూట ఎనిమిది రకములుగా వ్యవహరించుట కలదు.

సంగీతమునకు సప్త స్వరములు, ఎట్లు పునాదియో అటులనే తాళలోకమునకు సప్త తాళములు పునాది. అవి ధ్రువ, మఠ్య, రూపక, ఝంపె, త్రిపుట, అట, ఏకతాళములు. ఈ సప్త తాళములు వారము యొక్క సప్త దినములలో పుట్టినట్లు సప్త నక్షత్రములు, సప్తరంగులు కలవియైనట్లును పూర్వికులు వ్రాసిన శ్లోకములు బట్టి తెలియుచున్నవి. కొలత బద్దకు అంగుళములు, సెంటిమీటర్లు మొదలగు ఉపభాగములు ఎట్లున్నవో, అటులనే తాళమునకు కూడా ఆరు ముఖ్యమైన అంగములు వున్నవి. "షడంగములు" అని పేరు. అవి (1) లఘువు (2) ధృతము (3) అనుధృతము (4) గురువు (5) ప్లుతము (6) కాకపాదము

<u>తాళము వేయు పద్ధతి</u>: కూర్చొని తాళము వేయునప్పుడు కుడి తొడపై కుడి అరచేతితో తాళము వేయవలెను. వ్రేళ్ళను ఎంచుట: చిటికిన వ్రేలుతో మొదలు పెట్టి బొటన వ్రేలు వైపు ప్రక్కకు త్రోలుగా ఎంచవలెను. ఆయా తాళములను బట్టి వ్రేళ్ళను లెక్కించుట జరుగును. మన మతములో బ్రాహ్మణ, క్షత్రియ, వైశ్య, శూద్ర అని నాలుగు జాతులు ఎట్లున్నవో అటులనే త్రిశ, చతరస్ర, ఖండ, మిశ్ర, సంకీర్ణ అను ఐదు జాతులున్నవి.

<u>చాపు తాళము</u>: పల్లె పాటలలోను, యక్షగానములలోను, తత్వజ్ఞాన పాటలలోను ఈ తాళమును వాడెదరు. అవి (1) మిశ్ర చాపు (2) ఖండ చాపు (3) తిశ్ర చాపు

## అంగప్రాణము

కాళ్ళు, చేతులు, తల, వ్రేళ్ళు దేహమునకు అంగములు. ఆకు, పుష్పము, రేకు, రెమ్మ, వేరు, చెట్టునకు అంగములు. అదే రీతిగా తాళమునకు కొన్ని అంగములు కలవు. అవి షడంగములు, షోడశాంగములు అనియు పేరు. తాళము యొక్క అక్షర కాలపు విలువను దెలుపు సంజ్ఞకు "అంగము" అని పేరు.

## గ్రహప్రాణము

గ్రహములు రెండు విధములు. అవి సమగ్రహము, విషమగ్రహము.

<u>సమగ్రహము</u>: అనగా పాట, తాళము ఒకే ఒకసారి ప్రారంభించుట. ఉదాహరణము: 1. కానియూడు నాపై కాంభోజి - ఆదితాళము. 2. మనసు కరుగ హంధ్వని - రూపక తాళము.

<u>విషమగ్రహము</u>: తాళమైనను, పాట అయినను మొదట ప్రారంభించి, రెండవది తరువాత ఆరంభించుట. ఇది రెండు విధములు. అతీతగ్రహము, అనాగతగ్రహము

<u>అనాగతగ్రహము</u>: తాళము ప్రారంభించిన పిమ్మట కొంత విశ్రాంతి (అనగా ½ అక్షరమో, ¾ అక్షరమో) అయిన తరువాత పాట ప్రారంభమగును.

ఉదాహరణం: 1. మేరు సమాన; మేరు సమాన
2. శ్రీ గణపతిని

<u>అతీతగ్రహము</u>: ఈ గ్రహము నందు కృతులు ప్రారంభించుట అరుదు. పాటలలో వాడెదరు.

సంగీతము రెండు విధములుగా భావింపవచ్చును. 1. కల్పిత సంగీతము. 2. మనోధర్మ సంగీతము.

<u>కల్పిత సంగీతము</u>: అనేక రకములయిన, పద్య, గేయ వచనములు. తగు రీతిగా సిద్ధపరచి గొప్ప గొప్ప వాగ్గేయకారులు జనులకు అందజేసిరి.

<u>మనోధర్మ సంగీతము</u>: ఒక రాగమును మనస్సునందు ఉంచుకొని ఇష్టానురీతి ఆ రాగ స్వరూపము, సంపూర్ణముగా వెదజల్లుచూ, పాడుచుండెడిది. మనోధర్మము ఆలాపనలో తానము, సంగతులు వేసినప్పుడు మనోధర్మముగా సంచారము జరుగును.

## గీతము

గీతములు, రాగభావములు ఉట్టిపడుచుండును. లయ ఒకరీతి నడుచుచుండును. గీతమునకు పల్లవి, అనుపల్లవి చరణము అను భాగములు లేవు. సంగతులు ఉండవు. కష్టమైన సంచారములుండవు. కాని రాగ స్వరూపము బాగుగా చెవులకట్టును. లయ సామాన్యము. స్వర భాగములో ప్రతి స్వరమునకు సరియైన అక్షరము సాధారణముగా సాహిత్య భాగములో ఉండును. ఈ గీతములు సంస్కృత, కన్నడ భాషలయందు రచించిరి.

ఉదాహరణ: శ్రీరామచంద్ర భైరవి రాగం, మోహన వర వీణా స్వజతి, జతి స్వరములు.

స్వరజతికి సాహిత్యముండును. జతిస్వరమునకు సాహిత్యము ఉండదు.

స్వరజతులు దేవుని గురించి, వీరుని గురించి సాహిత్యము ఉండును. స్వరజతులు రచించినవారు శ్యామాశాస్త్రి ఆది అప్పయ్య, స్వాతి తిరునాళ, శోభనాద్రి, మేలట్టూరు వెంకటరాయ శాస్త్రి, పాలాజపేట శ్రీకృష్ణస్వామి భాగవతార్, చిన్నకృష్ణదాస మొదలగువారు స్వరజాతులు రచించిరి. ఉదాహరణ: 1. సాంబశివా - ఖమాస్ - ఆది. చిన్నికృష్ణదాసు. 2. కామాక్షి - భైరవి - చాపు శ్యామశాస్త్రి

## చిట్టతానములు

వీణాభ్యాసకులకు నేర్పు రచనలు చిట్టతానములు. ఇది కేవలము వాద్య సంగీతము. ఇవి తాళబద్ధము కావు. సాహిత్యము లేదు. రాగప్రయోగములు మాత్రము కాననగును. చిట్టతానములే రాగములకు అధికారి.

## వర్ణము

వర్ణములు, నేర్చుకొనుటయు, పరిపూర్ణ పరిపక్వముతో పాడుట చాలా కష్టము. వాద్యసాధకులకు వర్ణములను నేర్చుకొని వాద్యముపై వాయించుటచే, సంగీతకళను సంపూర్ణముగా వాద్యస్వాధీనము చేసికొనవచ్చును. గాత్రసాధకులకు పాడునపుడు ఎలాంటి సంచారములయినను అవలీలగా పాడుటకు వీలగును.

<u>వర్ణములు రెండు విధములు</u>. 1. తాన వర్ణము 2. పద వర్ణము. తాన వర్ణములకు పల్లవి, అనుపల్లవి చరణములకు మాత్రము సాహిత్యము ఉండును. పదవర్ణములకు సంపూర్ణముగా సాహిత్యము కలిగియుండును. పదవర్ణములు కచేరి ప్రారంభించుటకు తానవర్ణములు ఉపయోగపడును. పదవర్ణములు నృత్యమునకు ఉపయోగించబడుచున్నవి.

## కృతి

కృతికి కనిష్ఠము, పల్లవి, అనుపల్లవి చరణములు కలిగియుండును. సాహిత్యము దేవతాస్తుతిగాని, రాజపోషకుని స్తుతిగానైనను ఉండును. కృతిలోని సాహిత్యము రాగభావము వెదజల్లు యంత్రముగా యున్నది. చరణము ఒక్కటి అయినను ఉండవచ్చు. 4, 5 చరణములు గూడా ఉండవచ్చును.

కృతికి చాలా ముఖ్యమైన అంగము "సంగతి". సంగతులే లేనిదే కృతి రాణించదు. మేడమెట్లవలె ఈ సంగతులు, సాహిత్యములోని భావము ఒక్కొక్క మెట్టులో ప్రారంభించి కట్టకడపటి పైశిఖరమున చేర్చును. ఒక్క సంగతి లోపించినను, భావమునకు లోపము కనిపించును. సంగతి అను "అంగమును" మొట్టమొదట శ్రీ త్యాగరాజులవారే కల్పించిరి. కమ్మటి సంగీతాన్ని మనకు అందజేసిరి. వారికి మనము కృతజ్ఞులము.

కృతికి, కీర్తనకు భేదము ఉన్నది. కీర్తన పుణ్యరచనలు, సాహిత్యమే ప్రధానము. ఉదాహరణ రామదాసు కీర్తనలు, శ్రీ త్యాగరాజు ఉత్సవసాంప్రదాయ కీర్తనలు, దివ్యనామ సంకీర్తనలు. తాళ్ళపాక అన్నమయ్య కీర్తనలు. తీర్థ నారాయణస్వామి, సదాశివబ్రహ్మేంద్ర, రామచంద్ర యతీంద్ర, అరుణాచల కవిరాయర్, కవికుంజర భారతి, గిరిజాకవి, విజయగోపాలస్వామి, గోపాలకృష్ణ భారతి మొదలగువారు కీర్తనలు వ్రాసిరి.

శ్రీ త్యాగరాజు, ముత్తుస్వామి దీక్షితులు, శ్యామాశాస్త్రులు, స్వాతి తిరునాళ్, పల్లవి గోపాలయ్య, వీణ కుప్పయ్య, సుబ్బరాయ శాస్త్రి, పట్నం సుబ్రమణ్యఅయ్యర్, పల్లవి శేషయ్య, మైసూరు సదాశివరావు మొదలగువారు కృతులు రచించిరి.

నా సంగీత గురువులైన కీర్తిశేషులయిన N.C. పార్థసారధిగారి ఆశీర్వచనములో ఈ "సంగీతోత్పత్తి" రాసి తెలుగు జ్యోతికి వెలుగుగా అందజేయుచున్నాను.

HOPEFULLY, YOURS

Ms. Lalitha Kattoju (19)
Ramsey, New Jersey.

You never heard my song before - the music was too loud
Now I think you hear me well - for now we both know how
No star can light our way in this cloud of dark and fear
But some day, one day ...

Funny how the pages turn and hold us in between
A misty castle waits for us and I shall be your queen
But still the cloud hangs over us and all is grey
But some day, one day ...

When I was you and you were me and we both were very young
Together took us nearly there, the rest may not be sung
So still the cloud hangs over us and we're alone
But some day, one day ...

We 'll come home !




CORAL & JADE NOVELTY
80-35, 159TH STREET, JAMAICA. N.Y 11432
INTRODUCING 22KT GOLD JEWELRY

BANGLES: GOLD-PEARLS-MEENA
EAR RING-PENDANT-RING SETS
ALSO SETS IN PRECIOUS STONES
MANGALSUTRA WITH DIFFERENT STYLE PENDANTS
WIDE VARIETY OF EAR RINGS & WEDDING SETS

COME AND COMPARE OUR PRICES

OM PENDANTS WITH LAXMI, GANESH, HANUMAN, SAI BABA ETC
BABY RINGS & CHAINS
GENT'S RINGS & CHAINS
EAR RINGS OF VARIOUS STYLES INCLUDING JHUMKAS.

GOLD FOR CASH ONLY

24 KT BANGLES & CHAINS

NO PRICES ON PHONE PLEASE.

FASHION JEWELREY SETS (G.P)
WITH RICE SHAPE PEARLS, COLORED CUBIC ZIRCONIA, CRYSTALS
SETS WITH SEMI PRECIOUS STONES & MANY NECKLACE DESIGNS.
OVER 100 DIFFERENT KIND OF EAR RINGS TO CHOOSE FROM.

OPEN 7 DAYS BY APPOINTMENT ONLY

SHANTA BHAT (718) 591 5154
APPROX. 3.5MLS FM HINDU TEMPLE, FLUSHING.

MAIL ORDERS ACCEPTED.

# దేశం అనే "భుక్తిగీతం"

...సీయస్సీ మురళి, MINEOLA, NY

దేశమంటే మట్టి కదటోయ్
దేశమంటే నేల కదటోయ్
దేశమంటే ఇదే కదటోయ్
దేశమంటే ఇదే కదటోయ్

నదులు వాగులు చెరువు చేలు
చెట్లు చేమలు పుట్టతేనెలు
పశులు మేసే గడ్డివాములు
ప్రజలు కతికే పండ్లు గింజలు
॥దేశమంటే ఇదే కదటోయ్॥

గాలి నీరు నీదనాదా
నేలమాత్రం అలాకాదా
ఎండమబ్బులు నీదనాదా
నేలమాత్రం అలాకాదా
॥దేశమంటే ఇదే కదటోయ్॥

నేల లేక మట్టిలేక
నీరు లేక నారు లేక
ఏరువాక ఎలా సాగె, నీ
యింట పంట ఎట్లు కూడె
॥దేశమంటే ఇదే కదటోయ్॥

దేశమంటే తల్లి కాదా
తల్లి అంటే నేల కాదా
నేల తల్లి లేని వాళ్ళు
దేశమాతకు పుట్టినోళ్ళ?
॥ నేలతల్లి ...........॥

నేల పంచుకుం తినేటోళ్ళు
తాత లాస్తులు అనేటోళ్ళు
ఆస్తిహక్కులు దక్కినోళ్ళు
ఈళ్ళు ముటుకె తల్లి కొడుకులా?
॥ ఈళ్ళు ముటుకె ........ ॥

ఎట్టులైనవి తాతలాస్తులు
ఏది సాచ్చిక మేది బాబా
నుదుట కారిన సెమట నీరు
సూపవయ్యా సూపు యాడ

నాగలట్టి ఎడ్లగట్టి
మాకు ఏసే నారు ఏసే
ఏతమేసి కోతకోసిన
సేతు లేవీ సూపు బాబు
॥దేశమంటే ఇదే కదటోయ్॥
గోనె సంచుల కొలత ఏసే
బరువు మూటలు మూపు కేసి
బండ్లకెత్తిన దండలేవీ
ఏయి బాబూ సూపు కాస్త
॥దేశమంటే ఇదే కదటోయ్॥
సెప్పెరుగని కాళ్ళలోన
సుప్పనాతి ముల్లు దిగితె
కికురుబక తీయబోయిన
సేయి కరిసిన బూడ సూపు
॥దేశమంటే ఇదే కదటోయ్॥

గాలివాన ముంచుకొచ్చే
గట్లు తెంచుకుం వరదలొచ్చే
కోతకోసిన పంట కుళ్ళి
కోతకోసిన కడుపు సూపు
॥దేశమంటే ఇదే కదటోయ్॥

రెల్లు కలిసి కన్నుబోతె
పాము కరిసి మనిసెబోతె
గుండె బాదుకు గొల్లుమన్న
ఆలిబిడ్డల సూపు సూపు.

రేయి బవలు సుక్కలాంక
దీపమేసి సూపు నిలపు
ఆవకాక బోటు దీసిన
నేలకలిసిన బూమి కలేవీ?
॥ సూపు బాబు, కాస్త సూపు॥

పల్లెలోని నేల అంత
బాబుగోర్ల ముట్టె కాగ
బిల్లలైన చేత లేని
కమత గాళ్ళం పల్ల కాదో-
కూలివాళ్ళం దుమ్ము కాదా
నేల లేక కూలి లేక
కడుపు సేత నిలుపుకోని
నడుసు కుంటూ నగరమొస్తే
నిలవ నీడ లేకపోయె..
॥దేశమంటే ఇదే కదటోయి॥
..... సశేషం .......


WITH BEST COMPLIMENTS FROM

FLUSHING CARPET CENTER
( TWO CONVENIENT LOCATIONS )

36-51 MAIN STREET
FLUSHING, NEWYORK
353-5000

Monday-Friday 9:30A.M.-9:00P.M.
Saturday 9:30A.M.-6:00P.M.
Sunday 11:00A.M.-5:00P.M.

160-34 NORTHERN BLVD
FLUSHING, NEWYORK
353-3400

FROM STORE TO FLOOR IN JUST ONE DAY
LARGE COMPLETE INVENTORY IN STOCK

WE ACCEPT*
VISA, MASTER CARD
& AMERICAN EXPRESS

ON SALE
1986 STYLES AND COLORS, FEATURING
BIGELOW, DOWNS, MOHAWK, MASLAND
ARMSTRONG, TAKKETT, MANNIGTON, LINOLEUMS
AND MANY OTHER NAME BRANDS

WE ACCEPT*
VISA, MASTER CARD
& AMERICAN EXPRESS

LARGE SELECTION OF NAME BRAND TILES
SPECIAL SALE ITEMS EVERY WEEK
10% REDUCTION WHEN YOU BRING THIS AD.

# 'మువ్వన్నెల జెండా'

- కనకారావ్ సలాది*

ముచ్చటుగా ఎగురుతోంది - మువ్వన్నెల జెండా
దేశభక్తి కలుగుతోంది - అందరి మది నిండా
ఏ పతాక రెపరెపకై - ఎందరాహుతైనారో
ఏ పతాక దాచ్చుటకై - ఎందరు దివి కేగినారో
ఆ పతాక మదిగోరా - ఆకసాన ఎగురుతోంది
ముజ్జగాల అందరికీ - ముందు దారి చూపుతోంది
// ముచ్చటుగా //

శాంతి సుఖం ఏమిటో - స్వాతంత్ర్యం ఏమిటో
ఐకమత్యమేమిటో - సమసమాజ మేమిటో
త్యాగమంటే ఏమిటో - అందరికి తెలుపుతోంది
దేశప్రజలందరిని - ఒక్కటిగా కలుపుతోంది
// ముచ్చటుగా //

[ఆకాశవాణి - విశాఖపట్నం కేంద్రంలో ప్రసారమైన గీతం]

*రచయిత పరిచయం: ఆకాశవాణి - విజయవాడ & విశాఖపట్నంలలో PROGRAM EXECUTIVE గా పనిచేసి - 'రేడియో కనకారావ్'గా - అనేక కార్యక్రమాలు సమర్పించి - ప్రముఖ తారల లో పరిచయ కార్యక్రమాలు చేసి ఈ మధ్యనే పదవీ విరమణ చేసిన శ్రీ కనకారావ్ సలాది యొక్క "సలాది కవితలు" లోని - 'విశాఖ - ఆకాశవాణి'లో అనేకసార్లు ప్రసారమైన గీతములలో ఈ గీతమొకటి.
(పంపినవారు: శ్రీమహేష్ సలాది, ASTORIA, NEWYORK )

## గమనం

-ఆచార్య తిరుమల

ఎవరది
నా మాటల్ని త్రొక్కుకుంటూ పోతున్నారు?
నా కళ్ళల్లో కెందామరల్ని చూసి
కలకలా నవ్వుకుంటున్నారు?
వంటలతో, ఫల రాశులతో
ఆకలికి సమాధి కట్టి—
ఆనందాన్ని బ్రతుకు నుదుట బొట్టు పెట్టి
నెత్తుటి చారికల
చరిత్ర ఖడ్గాన్ని
వెన్నెల్లో కడగాలని పరితపించిన
నా మీద ఎవ రిలా
బురద పులిమి పోతున్నారు?
అగాధాల్లో పునాదులైపోయిన
అనాథ జన హృదయ ఆర్తగీతాన్ని
స్వరాలు విరిచి
అగ్ని సూక్తంలో ఆహుతి చేయాలనీ—
ఉక్కు పాదాల క్రింద పడబోయే
బక్క ప్రేగుని
ఆత్మ విశ్వాస వీణకు తంత్రిగా మలిచి
అభ్యుదయ రాగం ఆలపించాలనీ—
ఆలోచనకు పదును పెట్టి
అడుగు ముందుకు వేసి నిలిచిన
నన్నెవ రిలా ముందుకు నెట్టి
వెనక్కి చూడకుండా పోతున్నారు?
ఓ కాలమా! ఓ లోకమా!
ఎవరది? ఎవరది? ఎవరు?

మిత్రులం, శ్రేయోభిలాషులు ఆచార్య తిరుమలగారికి National POET 1986 గా ఎన్నికయినందుకు తెలుగు కళా సమితి శుభాకాంక్షలు —





Professional Quality Transfer of VIDEO TAPE through

**DIGITAL SYSTEM**

(From PAL (for India/Pakistan) to NTSC (for U.S./Canada) or NTSC to PAL)
FREE PICK-UP and FREE DELIVERY DOOR-TO-DOOR ANYWHERE IN THE U.S./CANADA AT NO EXTRA CHARGE.
Transfer done at very competitive rates.
NO FLICKERING • NO COLOR DROP • COPY AS GOOD AS THE ORIGINAL




**Ask for Sam**

**R.K. VIDEO DUB INC.**

60-15 Roosevelt Ave., Woodside, N.Y. 11377
CALL TOLL FREE 1-800-851-8514 (Outside N.Y. State)
IN N.Y. STATE, CALL
(718) 639-2881 • (718) 779-5144 • (718) 429-2757
IN CANADA, CALL TOLL FREE 1-800-263-8181
Ask for Rita or John
IN FLORIDA, CALL (305) 372-9443



PAUL R. RAJAN

ATTORNEY AT LAW

*Real Estate
*Personal Injury
*Corporate Law
*Commercial Law
*Wills & Trusts
*Estate Planning
*Matrimonial
*Immigration
*Tax

195 MAIN STREET
METUCHEN, NJ 08840
(201) 321-1991

233 BROADWAY, SUITE 771
NEW YORK, NY 10279
(212) 406-3923

EVENING & WEEKENDS APPOINTEMNTS AVAILABLE

## NEW TAXPAYER VICTORIES FOR 1985 RETURNS

*DAMA VENKAIAH 

The Tax Reform Act of 1985 would call for the most dramatic tax law change in 30 years. While the massive bill is taking shape in Washington, there has been a steady string of new rulings and court decisions taxpayers can use to Save Taxes in their 1985 returns.

1. Deductions for IRA and Keough contributions: The tax law allows you to make IRA and Keough contributions as laste as tax return due date (plus extension in case of Keoughs) for the current year. Even those mailed to the bank on the due date are treated as though received in time. The favorable ruling was that the postal service is treated as an agent of the bank under the general rule of contracts.

2. Deduction of interest on money borrowed for IRA contributions: Expenses allocable to tax-exempt income are generally not deductible. However, the interest on the money borrowed for IRA contibutions (even though IRA earnings grow tax deferred)is currently tax deductible because the interest is allowable to the loan and not to IRA incomes. On Form 1040: Miscellaneous expenses are claimed on line 13 of Schedule A, Form 1040.

3. Deferred compensation plans with minimum risk: Non-qualified plans were not accepted till now because of the risks involved. IRS allowed to set up these plans when risks are of minimal nature. Here while the investment is not tax deductible, the earnings grow untaxed till withdrawn.

(Note: This is a complicated matter and the reader is advised to consult a competant perfessional before setting up such.)

4. Lumpsum payment while still working: Lumpsum payouts from Keough or corporate retirement plans qualify for special tax breaks (low-taxed capital gain on the Pre 1974 part, 10 year averaging on the rest). To qualify, the payout must be made on account of the employee's death, disability, reaching age 59½ or separation from service. On Form 1040: Special lumpsum tax treatment is claimed by filing Form 4972, Special 10-Year Averaging Method.

5. Deduction for investment seminar; Generally, you can deduct expenses paid to manage, consevre, or maintain your income-producing investment. Deductible items include custodian fees, cost of investment advice, wages paid to clerical help, and safe deposit rentals. What about the cost of investment seminar you attended this year?

NEW RULING- The Government ruled that a taxpayer can deduct the cost of an investment seminar that related to specific investments already owned by the taxpayer.

On Form 1040: A deductible investment expense can be claimed on line 22, Schedule A, Form 1040.

6. Deductions for cost of flying plane to manage investment property: Ordinary and necessary investment-related expenses are deductible. However, the expenses must be reasonable in amount and bear a reasonable relation to the management of the investment. Facts: The Ballards live near St. Louis, Missouri. They owned and managed several apartment buildings in St. Louis and Marathon, Florida. Mr Ballard traveled regularly to Marathon to handle a variety of chores relating to the apartment building. The trips generally lasted between 24 and 48 hours. Mr. Ballard often used his own plane- 20-year-old small twin-engine Cessna, which was used exculsively for these trips. The Ballards claimed 100% of the cost of owning, operating and maintaining the airplane as a deduction.

*TAX, INSURANCE & PENSION CONSULTANT FLUSHING, NY

(continued) 

NEW CASE- The Tax Court said there was a bona fide investment-related purpose for Mr. Ballard to use the plane to go to Marathon. SO the Ballards are entitled to a deduction for the cost of thier plane. However, they cannot deduct 100% of their plane expense.

REASON- The expenses were excessive compared with the cost of flying as a regular passenger on a commercial flight. Result: The expenses are deductible only to the extent they do not exceed the regulare fares for the plane trips (Ballard, TC Memo 1984-662).

On Form 1040: Investment income and expenses are reported on Schedule E, Supplemental Income Schedule. Depreciation on property placed in service after 1980 must be reported on Form 4562.

7. Tax break for summer camp: You can claim a child care credit for qualified expenses incurred either in or out of the home. For example, both the cost of a babysitter amd a day care center qualify for the tax credit. But amounts paid for food, clothing and education normally do not. Query: What about the cost of a summer camp?

Facts: Ms. Zoltan, a working mother, had to make arrangments to take care of her son during summer so she could continue to wrok full-time. She sent her son to a summer camp which provided meals and various instructional programs, e.g., swimmimg, archery.

The Tax Court said the entire cost of the summer camp qualified for the child care credit, since the food and recreational services were an inseparable part of the overall care provided by the camp. And now the IRS has announced it will follow this Tax Court decision

On Form 1040: The child care credit is claimed on page 2 of the FOrm 1040-on line 41.

WITH THE BEST COMPLIMENTS FROM:

VENKATA S. GORTI

ATTORNEY AT LAW

349 East 149th Street

Suite 710

BRONX, NY 10451.

(212) 292-4403

01845 1284

Century 21®

ANN CAIAZZO REALTY, INC.
623 Georges Road
North Brunswick, New Jersey 08902
Business (201) 246-2220
Residence (201) 297-7422

REALTOR® MLS

FOR YOUR EVERY REAL ESTATE NEED

- Buying a home
- Selling a home
- Commercial and Investment property
- Relocation assistance

**MURALI B. MANIKONDA**
Sales Associate

*Each Office is Independently Owned and Operated*

# వంటలు - పిండివంటలు

## EASY DESSERTS (REALEASY!)

....“సుబ్బలక్ష్మి”....

**1. BANANA SHAKE**: కావలసినవి:

ముగ్గిన అరటి పండ్లు ... 2 ; SOUR CREAM - ఒక గరిటె బాదం .... 15-20 గింజలు ; పాలు :- రెండు కప్పులు కావలసినంత BLENDER సిద్ధం చేయవలయును. అందులో అరటి పండును చక్రాల ముక్కలుగా కోసి వేయవలయును. దాని మీద SOUR CREAM, ఒలిచిన బాదం గింజలు వేసి, Medium speed లో మూత మూసి Blend చేస్తూ, పైనుంచి కలియుటకు కావలసినంత పాలు మెల్లిగా పోయవలయును. బాదం పప్పులు ముక్కలు ముక్కలుగా అయినప్పుడు (ఒక నిముషము) ఆపివేసి ఒలిచిన కావలసినంత పాలు (పల్చగా కావలెనంటే ఎక్కువ, గట్టిగా కావలెనంటే తక్కువ) కలిపి గ్లాసుల్లో పోసి serve చేయవచ్చును. మన spicy భోజనము తరువాత అమెరికన్లు దీనిని బాగా ఇష్టపడుతారు. ఈ Dessert చేయడంలో కష్టమైన పని బ్లెండర్ కడగటం. WATCH OUT - MAY BE TOO MUCH FAT!!!

**2. MANGO SHAKE**: ఇది బహుశా చాలామందికి తెలిసియుండవచ్చు. : MANGO PULP, తగినంత పంచదార, తగినంత పాలు, నీళ్ళు బ్లెండర్‌లో కలిపి Medium speed లో రెండు నిముషాలు త్రిప్పి గ్లాసుల్లో పోసి ఐస్ గడ్డలు వేసి spicy భోజనము తరువాత serve చేస్తే కడుపు చల్లగా వుంటుంది.

ఏమిట్రా! గోపాలం ఇవాళ హోమ్ వర్కు కరక్టుగా చేశావ్? అని అడిగారు మాష్టారు.

“మా నాంగారు వూళ్లో లేకపోతే నేనే చేశానండి” అన్నాడు గోపాలం భయంగా బిక్క మొహం వేసి.

—అనుమకొండ నాగమల్లేశ్వరరావు, మచిలీపట్నం

“ఏమిరా పరీక్ష తప్పావు?” అని తండ్రి కొడుకుని ప్రశ్నించాడు.

“అమ్మ నెల తప్పింది. నువ్వు ఎలక్షన్లలో తప్పావు. నేను పరీక్షల్లో తప్పితే తప్పా?” అని ఎదురు ప్రశ్న వేశాడు కొడుకు.

—రావుపల్లి పార్థసారధి. చినమేరంగి

# అక్షర మడికట్లు - 2



బాబు ఎస్. బంగారు BRONX NY.

### ఆధారములు - అడ్డము

1. - - - - - - - రాగము తీసి ఇల్లు చుముందు.
5. సొరుగులు లేక సగములు
6. నిద్రలో వచ్చేది.
7. వేమన మనుష్యులు. చూడ చూడ వీరి జాడ వేరు.
10. రూలు, రోలు లలో మొదటివి
11. వ్యాకరణం లో కొద్దిసేపు ఆగు. కోలన్ కాదు. అనుస్వారము
13. పై అంతస్తు. రాజకీయాలలో వేటపై మక్కువెక్కువ.
16. గత దినములు
18. ప్రమిదలలో వెలుగునిచ్చేవి తిరగబడ్డాయి.

### నిలువు

1. అడవి ఏడుపు. నిష్ప్రయోజనం
2. చీకటి, రంగు.
3. అసలుకు కాపీ
4. కాగలమూ.. ముందువెనకలు కొట్టెయ్యి.
5. వెలలేనిది. సామాన్యంగా లభించదు.
8. షికారు వెళ్ళిన వాహనం తిరగబడ్డది.
9. కమామిషు లలో కమీలు కొట్టేసి తిరగెయ్యి.
12. గురువు.
14. ఆపద
15. బ్రాహ్మణ్యుల ముందు కొట్టుకోయ్. పడగలవు.
17. మావటి లో తిరగబడ్డ తీరం.

(జవాబులు మార్చి 1986 సంచికలో)

విరాశావాది: అదృష్టం తలుపు తడితే చప్పుడయిందని విసుక్కునేవాడు.

ఆశావాది: సిగరెట్ ఆఫర్ చెయ్యక ముందే అగ్గిపుల్ల వెలిగించేవాడు.

—అకెళ్ళ శివరామశర్మ. తిరుపతి

“నేను వాటర్‌వర్క్సు డిపార్ట్‌మెంట్‌లో పన్జేస్తున్నట్లుగా ఎలా కనిపెట్టగలిగావు?” అప్పారావు అడిగేడు సుబ్బారావుని.

“ఎప్పుడూ నీళ్ళు నములుతుంటేనూ” తాపీగా చెప్పాడు సుబ్బారావు.

—యం. పి. ఆందర్, మంచిర్యాల

# సగం రుషి

ఆశయాల అల్లరి చేస్తున్నా
అవసరాలకు లొంగి పోతున్నాడు
ఆ వేదన బుస కొడుతున్నా
నిర్వేదాన్నే బోధిస్తున్నాడు.

నేతి నిజాయితీలు వెక్కిరిస్తున్నా
నలుగురిలో నారాయణా అంటూన్నప్పుడు
హృదయంలో వేదన
బ్రతుకే ఒక శోధన
అయ్యే సగటు మనిషి!
అపహాస్యం పాలయిన సగం రుషి!!

— శ్రీ నగేష్

PORT WASHINGTON, NY


For Your Legal Needs in the Tri-State Area

**RADHIKA S. NAGUBANDI**

**ATTORNEY AT LAW**

49 Maple Avenue, New City, NY 10956

- REAL ESTATE
- IMMIGRATION
- MATRIMONIAL
- WILLS
- PROBATE
- PARTNERSHIPS
- INCORPORATIONS
- ESTATE PLANNING
- BUSINESS MATTERS

- Admitted to practice law in NY, NJ, CT & MN
- Juris Doctor (cum laude), Hamline School of Law, MN
- Recipient of American Jurisprudence Awards
- Bachelor of Law, Andhra University, India

APPOINTMENTS CAN BE MADE IN NEW YORK & NEW JERSEY

(914) 634-3696 — (914) 634-4004 (evenings)

# శ్రీ సద్గురు పాదుకాస్తుతి

... శ్రీమతి రాధికా శాస్త్రి
RANDOLPH, NEW JERSEY

(గత సంచిక తరువాయి)

9. ఇదంతు మిథ్యాఖిల దృశ్య జాతం
త్యజాస దేవత్ భజ చాత్మరూపం
దృశంతు సత్యామితి బోధికాభ్యాం
నమో నమస్సద్గురు పాదుకాభ్యాం॥

ఈ కానవచ్చుచున్న సముదాయమంతయు మిథ్యయే అయి యున్నది - అనగా అసత్యమే అయి యున్నది. ఇది అనాత్మ రూపము. సత్యము లేనిది కాన ఈ అసత్తమయిన దృశ్య సముదాయమును పరిత్యజింపుము. అసద్రూపమయిన, అనాత్మయగు ఈ దృశ్యసముదాయము కంటే వేరైన, సత్యమైన (త్రికాల బాధ్యమయిన) ఆత్మ స్వరూపమైన 'దృక్పదార్థము'ను మాత్రము సేవింపుము - అని యిట్టి తత్త్వమును బోధించు శ్రీ సద్గురు పాదుకలకు నమస్కారమగుగాక

10. ప్రపన్న లోకామర భూరు హాభ్యాం
భవాంబు నిధ్యుత్తర నేప్సునౌభ్యాం
ముముక్షు లోకైక శరణ్యాభూభ్యాం
నమో నమస్సద్గురు పాదుకాభ్యాం॥

తనను శరణు పొందిన భక్తలోకములకు కల్పవృక్షముల వంటియు, సంసార సముద్రమును దాటగోరు వారికి యోగ్యమగు నావవంటివియు, మోక్షము గోరు జనులకు ముఖ్యముగ ఆశ్రయింపదగిన పవిత్ర స్థానము వలె ఉన్నటువంటియు నగు శ్రీ సద్గురు పాదుకలకు నమస్కారమగుగాక. )

11. ఉపాధి భేదేన న చాత్మ భేదో
ఘటేష్వివా నంతమిహైక ఆత్మా
అనంత ఏవేతి సుబోధ దాభ్యాం
నమో నమస్సద్గురు పాదుకాభ్యాం॥

దేవ, మనుష్య, పశుపక్ష్యాదుల ఉపాధులు భిన్నముగ నున్ననూ, ఆ ఉపాధులయందు గోచరించు ఆత్మకు భేదము ఉండదు. ఎట్లనగా, పాత్రలు అనేకములున్ననూ, ఆ పాత్రలయందు గోచరించు ఆకాశమునకు భేదముండదు కదా! కనుక, ఈ ప్రపంచమునగల సమస్త ఉపాధులయందు గోచరించు ఆత్మ ఒక్కటియే' - అది దేశకాల వస్తు పరిచ్ఛేద శూన్యము - అని ఇట్లు ఉత్తమమగు అద్వితీయ ఆత్మ తత్త్వ బోధను కల్గించుచున్న శ్రీ సద్గురు పాదుకలకు నమస్కారము.

12. అసంగ ఆనంద ఘనః ప్రశాన్త
శ్చిదేక రూపః పురుషః పరాత్మా
త్వమేవ సోసీత్యుపదేశికాభ్యాం
నమో నమస్సద్గురు పాదుకాభ్యాం॥

పరమాత్మ అసంగము, ఆనందఘనము, ప్రశాంతము, చిదేకరూపము, పరిపూర్ణము అయి యున్నది. ఓ జీవా! ఆ పరమాత్మయే నీవయి యుంటివి అని సత్తత్త్వోపదేశమును చేయునట్టి శ్రీ సద్గురు పాదుకలకు నమస్కారము.

13. చిదాత్మకస్త్వం త్వయి విశ్వమేతత్
ప్రకల్పితం త్వేతదపాస్య బుద్ధ్వా
చిదాత్మనాస్వేత్యుపదేశికాభ్యాం
నమో నమస్సద్గురు పాదుకాభ్యాం.

నీవు చిదాత్మకుడవు. ప్రకాశ స్వరూపుడవు. అట్టి నీయందు అజ్ఞాన వశమున ఈ విశ్వమంతయు కల్పింపబడినది. కాన అజ్ఞాన కల్పితమైన, ద్వైత రూపమగు ఈ విశ్వమును సజ్ఞానములో తొలగించి ప్రపంచరహితమైన, నీ స్వభావ సిద్ధమైన చిత్స్వరూపములో స్థిరముగ నుండుము అని ఉపదేశించునట్టి శ్రీ సద్గురు పాదుకలకు నమస్కారము.

14. ద్వితాంతు జీవేశ్వర సంగతాంతాం
నిధాయ పద్యోత్ర భవా ద్వితీయః
భవాన్ ప్రపూర్ణస్త్వితి బోధికాభ్యాం
నమో నమస్సద్గురు పాదుకాభ్యాం॥

సంసారుడగు జీవుడు తత్త్వజ్ఞానము లేక పోవుటచే జీవుడు వేరు - ఈశ్వరుడు వేరు అను భావము కలిగియుండును ఇట్లు అజ్ఞాన ప్రయుక్తమైన జీవేశ్వరగతమగు ఆ ద్వైతము పాదుకాద్వయము నందు ఉంచుము. ఇట్లు జీవేశ్వరగతమగు ద్వైతమును పాదుకాద్వయము నందు నిషేధించి - అనగా ద్వైత బుద్ధిని తొలగించుకొని నీవు అద్వితీయుడవగుము. అని యిట్లు అద్వయాత్మ తత్త్వమును బోధించునట్టి శ్రీ సద్గురు పాదుకలకు నమస్కారము

15 రాజన్యకోటీర మణిప్రభాభి
ర్నీరాజ్యతే దేశిక పాద భాగ్యః
ఇతి స్వభూత్యా హ్యుపదేశికాభ్యాం
నమో నమస్సద్గురు పాదుకాభ్యాం॥

ఎవడు దేశికేంద్రుని యొక్క (గురువు) పాదములను పొందునో (సేవించునో) వాడు రాజన్యుల యొక్క కిరీటముల యందలి కాంతులచేత నీరాజింపబడును, అని తమ యొక్క ఐశ్వర్యములతో పోల్చి దేశికేంద్ర స్పర్శ వలన కలుగు విశేషమును బోధించునట్టి పాదుకలకు నమస్కారము. ——(సశేషం)

WITH BEST COMPLIMENTS FROM

DR.PRASAD R.GUDAVALLI

AND

GOOD CARE NURSING

AGENCY

SUITE 1412, 1 Hanson Pl,
BROOKLYN, N.Y. 11243

(718) 622-4300

## ఉద్యోగం

వాసంతి ఉత్సాహంగా ఫోనులో తన స్నేహితురాలు సరోజతో అంది "సరూ, ఓ శుభవార్త. నాకు ఉద్యోగం దొరికింది!"

సరోజ ఈ వార్త వెంటనే నమ్మలేక పోయింది. అనుమానంగా అంది- "నువ్వింకా బి.ఏ పూర్తిచేయలేదుకదే! మరి యీ రోజుల్లో ఎమ్మేలకే ఉద్యోగాలు దొరక్క...." వాసంతి మధ్యలో అంది "నిజమేననుకో. మా నాన్న వాళ్ళనీ. వీళ్ళనీ పట్టుకుని. ప్రాధేయపడి ఏదో కాస్త సమర్పించుకుని ఎలాగో నాకీ ఉద్యోగం...." సరోజకి చాలా కోపం వచ్చింది- "యూ ఫూల్ మీ నాన్న లంచాలంటే మండిపడతాడని చెప్పావుకదా. మరి ఎందుకిలా దిగజారిపోయాడు?"

వాసంతి బాధగాఅంది- "అవును. దిగజారి పోయాడు నా కోసం. నా భవిష్యత్తు కోసం తన ఆదర్శం మంటగలిసిపోయిందని బాధ పడ్డాడు. కాని నగ్గరవాళ్ళంతా పట్టుబట్టారు. 'ఇదీ ఒక సంప్రదాయమేనయ్యా' అని వప్పించారు "

సరోజ ఆవేశంతో రెచ్చిపోయింది. "ఛీ! లంచా! వ్వడం. పుచ్చుకోవడం సంప్రదాయమా? యిట్ యీజ్ ఏ షేమ్! అట్రాషస్!" అని ఆవేశం తగ్గించుకుని ఓ నిట్టూర్పు విడిచి మళ్ళీ అంది "ఓ.కే మీ ఆదర్శాలు ఎలాపోతే నాకేమిటిగాని. నీ లంచగొండి ఉద్యోగం ఏమిటో కాస్త వివరంగా అఘోరించు!" అంది. "ఉద్యోగం అంటే .... కేవలం ఉద్యోగం కాదనుకో....అదొక కాంట్రాక్టు లాంటిది. అంటే నా బాస్‌కి నేను పి. ఏ. లాంటిదాని నన్నమాట "

"అంటే నీ బాస్ చెవిలో 'పి' అంటే పాటలు పాడే 'ఏ' అంటే అమ్మాయివా? సరిగ్గా ఏడు!" అంది సరూ వెటకారంగా.

"అవును. నువ్వంటేగుర్తొచ్చింది నేను పాటలు కూడా పాడాలి. నా బాస్ అవసరాలన్నీ చూడాలి. ఆయనకి బ్రెక్‌ఫాస్ట్. లంచ్. మధ్యాహ్నం టిఫిన్....అన్నీ సమయానికి సమకూర్చాలి."

సరోజకి ఓర్పు హరించిపోతోంది. "అంతేనా. యింకా..."

"ఆఁ యింకా చాలా ఉన్నాయి నా డ్యూటీలు. ఆయనకి కోపంతెప్పించకూడదు. ఎప్పుడూ నవ్వుతూ. సరదాగా ఉండాలి. ఆయన్ని మంచి మూడ్పులో ఉంచాలి. అంతే కాదు. వాళ్ళ అమ్మా. నాన్నా వస్తే వాళ్ళనీ జాగ్రత్తగా చూడాలి. ఆఁ మరిచిపోయాను ముందుముందు నా బాస్‌కి పిల్లలు పుడితే వాళ్ళ సంరక్షణంతా నాదే. వాళ్ళకి స్నానాలు చేయించాలి. డ్రెస్సులు వేయాలి. స్కూళ్ళకి పంపాలి. జ్వరాలు. రొంపలూ వస్తే సపర్యలు చెయ్యాలి. యింకా ..."

సరోజ యిక వినలేకపోయింది. "నీ ఉద్యోగం సంగతి వింటుంటే నా వళ్ళు మండిపోతోంది. నీ కిష్టమైతే నీ బాస్‌గాడి జోళ్ళు కూడా పాలిష్ చేసి నెత్తిన పెట్టుకుని ఊరేగు! అయి డోంట్ కేర్! యింత బండ చాకిరీ జీతమైనా బాగా గుంజుతున్నావా?"

వాసంతి తడబడింది. "జీతం అంటూ ఏమీ ఉండదుట. బతికున్నంత కాలం తిండి. బట్ట యిస్తారు. వైద్య సదుపాయం వాళ్ళదే. అందరితో మంచిగా వుంటే అన్ని సరదాలూ తీరుస్తారు లేందే నోటీసు లేకుండా పంపేస్తారు!" యిది విని సరోజ. ఫోను పగిలిపోయేలా అరచింది "వాసంతీ యిదా నీ కాంట్రాక్టు! యిది ఉద్యోగంకాదే ఫూల్! దీన్నేమంటారో తెలుసా? బాండెడ్ లేబర్. వెట్టిచాకిరీ! యిది 'లా' ప్రకారం విరుద్ధం. కాగితాలూ అవీ సంతకాలు చేసేశావా? ఆ కాగితాలు వాళ్ళమొహాన కొట్టు. నిన్ను మోసం చేసినందుకు వాళ్ళని కోర్టుకీడ్చి...."

ఇంక సరోజ మాటలు భరించలేక వాసంతి గంభీరంగా అంది. "సరూ! అపు నీ వాగ్ధాటి ఆ మాత్రం నాకు తెలుసు కానీ ఈ కాంట్రాక్టు చింపెయ్యడానికి. మార్చెయ్యడానికి కుదరదు. బంధుమిత్రుల సమక్షంలో. మంగళ వాద్యాల మధ్య. వేదఘోషతో దీవెనలూ అక్షింతలూ కురుస్తుంటే నేనూ, నా బాస్ ఒక శుభముహూర్తాన చేసుకునే ప్రమాణం- నాతి చరామి! అది యీ నెల "

సరోజ కొన్ని క్షణాలు ఉక్కిరిబిక్కిరై తేరుకుని "కంగ్రాట్స్" అంది

— దేవరకొండ గంగాధర రామారావు

## జీ(ప్)తం

"ఊర్లో సంబంధం. పిల్ల లక్షణంగా పెద్ద కంపెనీలో పని చేస్తోంది నెలకి రెండు వేల రూపాయలు జీతం ఉన్న దాంట్లోముదు. ముచ్చట జరపకపోరు కట్నమంటారా- ఏదో ముట్టచెబుతారుగాని ఏమీ లేకుండా ఆ యింటి నుంచి యీ యింటికి దొర్లించేయరు. పిల్ల కాస్త నలుపే అనుకోండి. అంతమాత్రాన్న!! మన వాడు తెల్లగా వుంటాడుకదా? ఇంక వాళ్ళకి పుట్టే పిల్లల సంగతంటారా. మనవాడి రంగులోనే ఉండవచ్చుకదా! నాకు తెలియక అడుగుతాను కాని, నాలో ఏం అందం చూసి నన్ను చేసుకున్నారు. ఇకపోతే వయస్సుల్లో తేడా ఒక్క సంవత్సరమేనా పూర్తిగా లేదనేకదా? అయినా యీ రోజుల్లో పాత కాలంలోలాగ ఎనిమిది. పది సంవత్సరాలు తేడా ఉండాలంటే అయ్యే వద్దతా చెప్పండి. ఈ సంబంధం ఖాయం చేసుకోవడం అన్ని విధాలా మంచిది.తరువాత మీరు. మీ సుపుత్రుడు ఆలోచించుకోండి" భార్య సూర్యకాంతం మాటలు విని భుజంగరావు ఆశ్చర్యపడిపోయాడు- తల్లే నా యిలా మాట్లాడేదని శ్రీధర్ దిగ్భ్రాంతి చెందాడు.

ఇప్పటికి ఎన్నో సంబంధాలు చూపి. ముక్కు వంకరనో. పొట్టిగా వుందనో. కట్నం సరిపోదనో. లేకపోతే చాయతక్కువనో. పీలగా వుందనో.వయస్సు హెచ్చనో యేదో ఒక వంక పెట్టి ఏ సంబంధాన్నీ పడనివ్వని సూర్యకాంతం యిలా మాట్లాడుతోందంటే ఆశ్చర్యమేకదా మరి. ఆమెఅలా అనడమేమిటి భుజంగరావు (మళ్ళీ ఆలస్యం చేస్తే భార్య మనసెక్కడ మార్చేసుకుంటుందో అన్న భయంతో) వెంటనే ముహూర్తం పెట్టించడానికి శాస్త్రుల్లింటికి పరుగెత్తాడు. హమ్మయ్య. యిన్నేళ్ళకి బ్రహ్మచర్యం నుంచి విముక్తి కాబోతున్నా నన్న ఆనందంతో శ్రీధర్ స్నేహితులతో సినీమా చూడ్డానికి దౌడు తీసాడు.

పిల్ల నచ్చింది.ముహూర్తంకూడా పెట్టించేసారని తెలిసిన పిల్ల తల్లిదండ్రులు రామలక్ష్మి. రంగనాథం పొందిన ఆనందం చెప్పలేం. తల్లికి మాత్రం పెళ్ళి మూడు వారాలే వుంది.ఎలాగ పనులన్నీ చేసుకోవడమని బెంగ పట్టుకుంది.

రంగనాథం కలక్టర్ ఆఫీసులో గుమస్తాగా పనిచేసి రిటైర్ అయి పెన్షన్ రాళ్ళతో జీవితాన్ని నెట్టుకొస్తున్న ఒక సామాన్య జీవి. అయితే తెలివిగా కూతురు రజనికి ఎమ్.ఎ వరకూ ఎలాగో కష్టపడి చెప్పించాడు. రజని కూడా ఎంతో కృషిచేసి ఫస్‌క్లాసులో పాసైంది. తన స్నేహితురాలి సహాయంతో కంపెనీలో ఉద్యోగం సంపాదించింది. అయితే రామలక్ష్మికిగాని. రంగనాథానికిగాని కూతురు చేత ఉద్యోగం చేయించి కాలం వెళ్ళబుచ్చటం ఏమాత్రం యిష్టంలేదు. ఎంత వేగంగా రజనికి మంచి సంబంధంచూసి ఒక యింటిదాన్ని చేద్దామా అని నానాతిప్పలు పడ్డ ఆ దంపతులకి యిన్నాళ్ళకి ఆ శుభ సమయం దగ్గర పడింది. ముహూర్తానికి పెళ్ళి అయి రజని అత్తారింటికి చేరుకుంది. సూర్యకాంతం కన్న కూతుర్ని చూసుకున్నట్టు ఎంతో ఆప్యాయంగా చూసుకోసాగింది. "పాపం ఆఫీసులో కష్టపడి చాకిరీ చేసి వస్తావు. వంట. యింటి పనులు నే చేసుకుంటాగాని. నువ్వు. మా వాడు అలా తిరిగిరండి" అనే అత్తగారి మాటలకి రజని ఎంతో మురిసిపోయేది.

ఫస్టు తారీఖు వచ్చింది. రజని ఆఫీసు నుంచి యింటికి రాగానే గుమ్మం వద్ద నిలబడ్డ అత్తగారు. "ఏమ్మా యీ రోజు జీతాలిచ్చారా"అని లౌక్యంగా అడగ్గానే హేండ్ బ్యాగ్‌లోంచికవరుతీసిఅత్తగారికిచ్చిలోపలికి వచ్చింది రజని.కవరులో నోట్లనిలెక్క పెట్టిన సూర్యకాంతం సూరేకారం అయింది."నెలకి రెండువేల రూపాయల జీతమని ఆశపడి నిన్ను మా వాడికి చేసుకుంటే ముష్టిమూడు వందల రూపాయిలు నా ముఖాన్న కొడతావా? మిగిలినదేమైనట్టు" అంటూ అత్తగారు చిందులు త్రొక్కటం చూసి బిక్క మొహంతో!" ఇన్‌కమ్‌టాక్స్. ప్రొఫెషనల్‌టాక్స్. పి. ఎఫ్. ఇన్సురెన్స్ ప్రీమియమ్. ఇంటికి పెళ్ళికి చేసిన అప్పులమీద ఇన్స్టాల్ మెంట్స్. ఫెస్టివల్ ఎడ్వాన్స్ రికవరీలు పోగా అంతే వచ్చిందండి" అంది రజని. సూర్యకాంతం మొహానికి గ్రహణం పట్టింది.

— ఓ. ఆర్. కె. రావ్

## ఆమె కథ

చేపల మార్కెట్‌లా వుంది ఆఫీసు.

"అమ్మగారు వస్తున్నారు.. అమ్మగారు వస్తున్నారు.." అంటూ హడావుడి చేశాడు ప్యూను.

"పోవోయ్.... ఆడ ఆఫీసరుకు ఎవడు భయపడతాడు?" అన్నాడు హేళనగా ఒక గుమాస్తా.

ఆ మాట నిజమే.... ఆఫీసులో ఎవ్వరూ ఆ ఆడ మేనేజర్‌కి భయపడరు. తమ ధర్మంగా తమ పనులు చేస్తారు తప్ప ఆవిడ కోప్పడుతుందని కాదు.

ఆ ఆఫీసులో వారం రోజుల క్రితం చేరిన సూర్యం కూడా ఆమెకు భయపడడు.

"ఇక్కడ చాలాబాగుంది....భయంలేదు. నేను గతంలో పనిచేసిన ఆఫీసులో మా మేనేజర్ యముడు. భయపడి చచ్చేవాళ్లం. ప్రాణాలు అరచేతిలో పెట్టుకుని గడిపేవాళ్లం...." అన్నాడు, సూర్యం.

తులసివనంలో గంజాయి మొక్కలాగ. సారీ.... అలా అనకూడదు కాబోలు.... గంజాయి వనంలో తులసి మొక్కలాగ.. ఆ ఆఫీసులో ఆడమేనేజర్‌కి భయపడుతూ పనిచేసేది సుకుమార్ ఒక్కడే. ఆమె చెప్పిన పని అర్జంటుగా చేస్తాడు. చాలా వినయంగా మాట్లాడతాడు.రెండు నిమిషాలు కూడా ఆలస్యంగారాడు. ఒక్క నిముషం ముందు వెళ్లడు. అమ్మగారిమాట వేదవాక్కులా ప్రవర్తిస్తాడు. వంగి వంగి మాట్లాడతాడు.

ఒకరోజు విరామసమయంలో సూర్యం అన్నాడు :

"ఆవిడకు మీరు ఎందుకు అంతగా భయపడతారు ?.. అమె పులి అయినట్లు మీరు మేక అయినట్లు ఎందుకు ప్రవర్తిస్తారు?.... మేం చూడండి రాజాలాఉంటాం .... ఆవిడ పులి అయితే మేంకూడా పులులమే...."

గుటకలు మింగాడు సుకుమార్.

"చెప్పండి.... కారణం ఏమిటి?" మళ్ళీ అడిగాడు.

"ఏముంది? ఆమె నా భార్య. అందుకే భయం. మీరు మాత్రం మీ భార్యకు భయపడరూ?" అన్నాడు సుకుమార్.

భార్య పేరు ఎత్తగానే సూర్యం వణికిపోయాడు.

"నేనూ అందుకే భయపడేది...." అన్నాడు సుకుమార్.

— పాలకూర సీతాలత

## రస సిద్ధి

బాత్‌రూం తలుపు స్లోగా తెరుచుకొంది.

శాండల్‌వుడ్ పరిమళం గదంతా పరచుకొంది ఆమె మెల్లగా బయటకు వచ్చింది. వక్షాన్ని కప్పుతూ మోకాళ్ళ పైదాకా తెల్లటి టవల్ చుట్టుకొంది. ఫాన్ గాలికి ఎగురుతున్న టవల్ అంచులు దాగున్న పరువాలను కొద్దికొద్దిగా బహిర్గతం చేస్తున్నాయి. ఆమె ఒళ్ళు సిమ్లా ఆపిల్‌లా నిగనిగలాడుతోంది. గుండ్రని అనాఛ్ఛాదిత భుజాలు వింతగా ప్రకాశిస్తున్నాయి. ఫాలభాగంమీద. శ్రీకారాల్లాంటి చెవుల అంచుల మీద తెల్లని సబ్బునురగ పాలమీగడలా మెరుస్తోంది. నిశ్శబ్దంగా నడుచుకుంటూ డ్రస్సింగ్ టేబుల్ ముందుకు వెళ్ళింది. వీపు మీద జీరాడుతున్న వెంట్రుకలను సుతారంగా ముందుకు లాక్కొని గుండెల మీదకు వదిలింది. మెల్లిగా టవల్‌ను వదులు చేసింది. అది గుండెల మీంచి జారి. పొత్తికడుపు దాటి పిరుదులను రాచుకుంటూ. పాదాల మీద దాసోహం అంది. అనాఛ్ఛాదితమైన ఆమె గులాబి రంగు ఒంటి మీద మెరక్రిందుగా వీపు మీద. తామరాకుమీది నీటి బిందువుల్లా తామరాకు మీది....తామర....తామర...."

తదేకంగా చదువుతూ తన్మయావస్థలో మునిగిన వీరసామి ఉలిక్కిపడ్డాడు. "అవునూ! ఇవాళే కదూ! తామర స్పెషలిస్ట్ శుక్రాచార్య హోటల్ గోవిందాలో బస చేసేదీ...."

ఒక్క ఉదుటున రోడ్డుమీద కురికి బయలేరాడు వీరాసామి- తామర తంపర లాంటి జనాన్ని చీల్చుకుంటూ!

— కవితా ప్రసాద్

# ముష్టిఘాతం

ఎస్.ఎ.రవూఫ్




నాకు ముష్టివాళ్ళంటే ఏమాత్రం సానుభూతి లేదు. పైగా ఒళ్ళు మంటకూడాను. ఐతే, ముష్టెత్తుకోడాన్ని నిరసించేవాడినీ, మొహం చిట్లించి "చిల్లర లేదు పో" అని కసురుకొనే వాడినీ కూడా ఆర్టీసి బస్టాండ్‌లో అడుక్కొనే ఓ ముసిలవ్వకి చేతికందిన చిల్లర దానం చేస్తుంటాను. కారణం - ఆ అంతకన్నా జీవనాధారం లేకపోడం.

మన సినీస్టార్లకీ, పొలిటీషియన్లకీ తేడా లేదు. ఒకళ్ళు రంగు పూసుకొని, ఇంకొకళ్ళు పూసుకోకండా నటిస్తుంటారు. ఇప్పుడు రాజకీయవాదులు కూడా మొహానికి రంగు పూసుకొని వేషాలు మారుస్తున్నారు. వారు వీరు కావడం మూలాన్నేమో? వీళ్ళిద్దరూ ప్రజల్లో ఉన్న క్రేజ్‌ని క్యాష్ చేసుకొంటూ, ముష్టెత్తుకొంటున్నారు. నాకీ ఖరీదైన ముష్టివాళ్ళంటే మహాకంపరం. అవసరంమొస్తే, జానెడు పొట్ట కోసం కోటి పాట్లు పడే వీధి బిచ్చగాడికే నాఓటేస్తాను.

ఆర్టీసి బస్టాండ్ మా కాలేజికి స్ట్రైట్ ఆపోజిట్ వల్ల, మాస్టూడెంట్స్‌కి అక్కడి క్యాంటిన్‌లో ప్రత్యేకం దొరికే "టీ" కోసం, వారపత్రికల కోసం, ఎవరేనా "క్యాట్స్" ఊళ్ళకి ప్రయాణం కడితే, "టాటా" చెప్పటం కోసం, అవర్లకి అవర్లు ఎగ్గొట్టి కాలక్షేపం చేస్తుంటాం. అలా వెళ్ళినప్పుడల్లా ఆ అడుక్కొనే అవ్వ ప్రత్యక్షం. ఆమెకి చిల్లరేయటం మా నిత్యకృత్యం.

మాతాతయ్య మా సొంతూరికి వెడుతుంటే, బస్సెక్కించటానికోనాడు బస్టాండ్ కెళ్ళాను. బస్సుకోసం ఎదుర్చూస్తున్నాం. "బాబూ, దర్మం సేయండి" అలవాటైన గొంతు! ఇంకెవరూ, ఆర్టీసి అవ్వే! ఓ పావలా కాసుతీసి వేశాను. కృతజ్ఞతాటించుకొంటూ, వెళ్ళిపోయింది. తాతయ్య బస్సెక్కాక జాగ్రత్తలు చెప్పి వెళ్ళొస్తానని వీడ్కోలు చెప్పి-బస్సు దిగుతున్నాను. మళ్ళీ అవ్వ ఎదురొచ్చింది - "బాబూ, దర్మం".

"ఇప్పుడేకదా! పావలాకాసిచ్చాను" అన్నాను.

అంతే!

"ఎప్పుడిచ్చినావు. దర్మం సేయమంటే, సేయకుండా సేసినానంటుండాడు. సదూకొన్న మారాజా ఎసువంటి మాటలు మాట్లాడుతుండావు" అంటూ, గయ్యిన లేచి పోట్లాటకి దిగింది.

ఈ ముసిల్ది ఇంతకాలం నించి ఒక కోణం నించే తెల్సు. అందరూ నావేపు ఆసక్తిగా చూస్తున్నారు. బిక్కచచ్చి శత్రువుల చేతిలో చిక్కిన క్షతగాత్రుడిలా తలొంచుకొని, ఓ పది పైసల నాణెం ఆమె చేతిలో పడేసి మౌనంగా నడిచాను.

మానలేదు. ఆర్టీసి అవ్వకి చిల్లరేయటమూ మానలేదు. ఆమె నోటికి జడిసికాదు. ఆమె బతక నేర్చినతనానికి. ఆమె దృక్కోణం నించి చూస్తే, ఆమె కించపడనక్కర లేదు. ఎందుకంటే-; అందుబాటుని బట్టి అందరూ దోపిడి చేస్తారు - అందులో తరతమ భేదాలు అంతే! అదీకాక ముష్టెత్తుకోడానికి భేదాలు అంతే! అదీ కాక ముష్టెత్తుకోడానికి నిజాయితి అంతకన్నా అక్కర్లేదుకనక. *



## స్వపరిచయం

పుట్టింది 22-12-1963న హిల్‌కాలని, నాగార్జున సాగర్‌లో. అమ్మా నాన్న — సమీ ఉన్నీసా, నూర్ అహమద్. నాన్నగారు సత్తెనపల్లిలో సర్కిల్ ఇన్‌స్పెక్టర్ ఆఫ్ ఎక్సైజ్. స్వస్థలం: నరసరావుపేట. ప్రస్తుతం కాకినాడ — రంగరాయ వైద్య కళాశాలలో విద్యాభ్యాసం.

చిన్నప్పట్నించి కవిత్వమంటే జిజ్ఞాస. నాన్నగారి నించి సాహిత్య వారసత్వం. ఏడాది క్రితం అచ్చులో "అంతర్నేత్రం" కవితా సంపుటి. తిలక్, ఇస్మాయిల్ అభిమాన కవులు. చెలం అంటే ప్రత్యేక అభిమానం. రఫీ స్వరంలోని మార్దవం, ముఖేష్ పాటల్లోని విషాదపు జీర ఇష్టం.

— ఎస్.ఎ.రవూఫ్

తెలుగు కళాసమితి (న్యూజెర్సీ)వారి 1985 మినీకథల పోటీలో రు.250/-లు బహుమతి పొందిన రచన!

# అమెరికా ఇల్లాలి ముచ్చట్లు - 7

కిరణ్మయి, HASBROUCK HTS. NJ.

ఈ మధ్య రోజులు బాగానే గడుస్తున్నాయి. కాకపోతే అన్నీ తొందరగా పోతున్నాయి. కొత్తలో వచ్చినప్పటి సంతోషాలు అవసరాలు వేరు. ఉన్నంతలో సర్దుకుపోయేవాళ్ళం. అదీగాక ఉన్న స్నేహితులందరూ మనలాంటి వాళ్ళే కాబట్టి ఒకరికి తక్కువ ఒకరికి ఎక్కువ అనిపించేది కాదు. కానీ, రానురానూ మనుషుల్లో ఎక్కువ తక్కువలు, హెచ్చు తగ్గులు క్రమంగా అవగాహన అవుతున్నాయి. ఎన్నోరోజులు అద్దెయిళ్ళల్లోవుంటూ బొటాబొటిగా DOWN Payment సర్దుబాటు చేసుకుని ఇల్లంటూ కొనుక్కున్నాము కదా అనే సంతోషము చాలా కాలముంటున్నట్లు కనిపించడము లేదు. కొన్నప్పటి నుండి ఇల్లు అందంగా పెట్టుకుంటాం గానీ, దీని ధర పెరగదు మళ్ళీ మనం అమ్మాలంటే తగినధర, ధరకు తగ్గట్టు కొనేవాళ్ళ అభిరుచులకు తగ్గట్టు ఇల్లును అందంగా అమర్చుకోవాలి. ఎన్ని సార్లు షాపింగుకు వెళ్ళినా ఇంకా కొనేవే ఎక్కువగా వుంటాయి. వీటికే ఎంత టైమయినా చాలదు. ఇవన్నీ ఒక ఎత్తు. ఇంటికి వచ్చిన "స్నేహితుల" శల్య పరీక్షకు ఇంటిని వదిలిపెట్టి వారి COMMENTS భరించడం మరొక ఎత్తు. అందరి పరిస్థితులు ఒకేలాగ ఉండవు. మొదట్లో ఈ దేశానికి ఒంటి స్టూడెంటుగా వచ్చి కష్టసుఖాలుపడి, ఉద్యోగం వచ్చిన తరువాత పెళ్ళి చేసుకుని స్థిరపడ్డవారి అనుభవాలు ఒక ఎత్తు. వచ్చిన ఆడవారికి పాపం కష్టసుఖాలు అర్థంగావు కదా. వచ్చిన వెంటనే ఇల్లు, ఇంట్లోకి కావలసిన సామాన్లన్నీ కనిపిస్తుంటే అంతా ఇలాగే కామోసు అనుకోవడంలో తప్పులేదు. అదే పెళ్ళి చేసుకుని, పిల్లా మేకాతో వచ్చి, వచ్చిన రాబడితోనే పస్తు ఉన్నారో, పంచభక్ష్యాలు చేసుకున్నారో గుట్టు చప్పుడుగా సంసారం సాగిస్తూ, ఒక రకంగా స్థిరపడ్డ వారి వ్యవహారం వేరు. వచ్చిన వెంటనే అదృష్టముకొద్దీ, Being at the right plate at right time అనే విధంగా మంచి ఉద్యోగంలో స్థిరపడిపోయిన వారి విషయం మరీ బాగుంటుంది. ఈకేమ్న తగ్గుల ఆరి పాపం! "వాళ్ళింట్లో మంచి కార్పెట్టుకూడా లేదండీ, కర్టెన్లు అసహ్యంగా వున్నై, మేమయితే SEARS లో ORDER ఇచ్చి మరీ చేయించాము. ప్చ్! అయినా డబ్బేమయినా మూటగట్టుకుని వెళ్తారా పోయేటప్పుడు, ఉన్నంతలో అనుభవించాలి గానీ, అయినా ఏ పల్లెటూరి నుండి వచ్చారో అలవాట్లు ఎలా మరిచిపోగలరు పాపం! వాళ్ళు మమ్మల్ని మరీ మరీ పిలుస్తున్నారు ఇంటికి రమ్మని ఏదుకోమని. అప్పుడెప్పుడో ఏదో యింటి ప్రక్కన Apartment లో వున్నారు కదా అని close గా ఉండేవాళ్ళం. ఇప్పుడు. ఆ యిరుకు కొంపలో Floor మీద ఎలా పడుకోగలుగుతాము! ఆమాత్రమయినా అర్థం చేసుకోరదూ. ఒకటే రమ్మని పోరు. నాకు సుమండీ, Color matching లేకపోతే అస్సలు నిద్ర పట్టదు. MACYS లో బాగా లేవని, SAKS కు వెళ్ళాం. అక్కడ బాగులేవు. Bloomingdale లో ఏవో వచ్చాయంటే చూడ్డానికి వెళ్ళాం. ఐదు గంటలు కష్టపడి చూపించాడు పాపం ఆ Salesman. అప్పటికే నచ్చకపోయినా ఏవో ఆర్డరిచ్చాం. రెండేళ్ళకన్నా ఒకసారి ఇంటిని Re-decorate చేయకుంటే ఎలాగ!" ఇలా విన్నవి ఎన్ని సార్లు ఈ విసుర్లన్నీ తోమనుకున్న వారికి తగలాలనే ఏదో వంక పెట్టి అనడం. ఈ అమెరికాలో Dignity of labor, మనిషికి మనిషి మీద గౌరవం, వ్యక్తిత్వపు విలువలు అంటూ ఏమిటో చదువుకున్నాం. "విద్యానాసగు వినయంబు". "విద్యలేని వాడు వింత పశువు" అని విన్నాం. మరి ఇక్కడకు వచ్చేసిన వారందరూ విద్యావంతులే!! (లేక అలా అని భావించుకుంటున్న వారో!!!) వాతావరణము, surroundings మారినా మన నడవడికను మాత్రం ఎప్పుడూ మార్చుకోలేమేమో! ఎవరి వ్యవహారములు వారివి. అందులో మనం జోక్యము కలిగించుకోకూడదనే అవగాహన వచ్చినప్పుడే మన వ్యక్తిత్వానికి అర్థం ఏర్పడుతుంది. పులిని చూసి నక్క వాత పెట్టుకున్నట్టుగా పరిస్థితులను గురించి ఆలోచించకపోయినా, కొంతల్లో వున్నాయి. మన దగ్గర కూడా ఉండి తీరాలి అనేవారు, అనుకునేవారూ లేకపోలేదు. రానురానూ సంసారాలు పెద్దవవ్వకొద్దీ, పిల్లలు చదువులయి, తమకు తామే వేరేవుండటం జరుగుతుండే కొద్దీ, బంధువులెలాగూ లేరు. కనీసం స్నేహితులలో నయినా కాలం గడిపితే బాగుంటుంది అనే ఆలోచన ఎక్కువవుతున్నాయి. మరి స్నేహితులేమో ఇలా వాళ్ళాయె. ఇంకో 20 ఏళ్ళల్లో పై పరిస్థితులు చాలా మందికి కలుగవచ్చు. ఇవన్నీ నేనే ఆలోచిస్తున్నానా? మిగతా ఎవరికైనా యిటువంటి అనుభవం లోకి వస్తున్నాయా. తెలుగుజ్యోతి ద్వారా ఒకరి అనుభవాలు ఒకరు రాస్తే బాగుండదూ. ఇన్నాళ్ళకు మనకని ఒక పత్రిక ఉందిగా. అందుకే వ్రాస్తున్నాను. ఇవన్నీ ఎవరినైనా మనస్సులో పెట్టుకుని వ్రాస్తున్నాననుకోకండేం. ఏదో ఉబుసుపోకకి మాత్రమే. ఇక ఉంటా. మళ్ళీ వచ్చేనెలలో కలుసుకుందాము.

— కిరణ్మయి.


N. SETHIA (N.Y.), INC.

IMPORTERS OF BURLAP & HEMP

EXPORTS - YOU ASK, WE WILL SUPPLY

*Vivek Bendre*

VICE PRESIDENT

310 MADISON AVENUE, SUITE 704

NEW YORK, N.Y. 10017

TEL: 212/557-1114/15/54

TLX: WU 128250

SOME DECISIONS OF THE BOARD OF TRUSTEES AT THEIR MEETING ON JANUARY 25, 1986.

1. DUES ARE RESTRUCTURED AS FOLLOWS. SINGLE: $12/YR; FAMILY: $18/YR. STUDENT: $6/YR.
2. MATRIMONIAL AD RATES HAVE BEEN FIXED. MEMBERS & IMMEDIATE FAMILIES INCLUDING BROTHERS & SISTERS - FREE FOR 3 ISSUES: ANY ADDITIONAL INSERT: $10 NON-MEMBERS: $10 per Insert.
3. RESOLVED TO COLLECT TOYS & NURSERY ~~Scho~~ BOOKS FOR S.V. RAMARAO SCHOOL, HYDERABAD CONDUCTED BY VAMSEE ART THEATERS
4. Ugadi: April 12, 1986; THYAGARAJA DAY March 29, 1986; Vinayaka chaturthi in September in New York. SANKRANTI MAY BE CELEBRATED IN NEW YORK FOR THE BENEFIT OF MEMBERS FROM NEW YORK.
5. BECAME MEMBER OF FIA. Mr. Ammanamanchi and Mr. Chimmiri represent TFAS IN FIA MEETINGS.
6. TANA MEMBERSHIP - ONLY ASSOCIATE MEMBER BY PAYING $25 DUES.
7. RESOLVED TO BUY MIXER WITH CASSETTE PLAYER BY Ugadi Function. Need to be self-sufficient.
8. THE FOLLOWING NOTICE IS ISSUED TO GENERAL BODY.

   IT IS RESOLVED THAT DR. K. RAGHUNATH WILL BE THE EDITOR AS LONG AS HE WANTS. HE CAN CHOOSE HIS OWN EDITORIAL BOARD. THIS RESOLUTION WILL BE PUT TO VOTE AT THE GENERAL BODY ON THE UGADI DAY. IF ANY MEMBER HAS ANY COMMENTS, PLEASE DIRECT THEM TO THE SECRETARY. — TFAS.
9. ACCEPTED TO BEAR CHARGES FOR THE TROPHY TO SANGITHA TEMBURNI
10. PARTICIPATION IN THE FIA REPUBLIC DAY CELEBRATIONS ARE APPROVED

— MORE IN NEXT ISSUE

ANSWERS TO BRAIN TEASERS-6 "SUBBARAO"

1. Toenail.
2. XXII/VII = II, Pi equals 22/7 in geometry.
3. 41,312,432.
4. Yes, One parakeet each in eight cages and the remaining 38 parakeets in one cage. "38 parakeets" in one cage is certainly an odd number to be in one box. Don't you think so?
5. A pound of lead. Lead is weighed in a standard manner in which 7000 grains equal to a pound. Gold is measured in Troy weight in which 3760 grains equal to a pound.
6. HHHHMMMMMHHMHHHHMHMMHHMMMHMMHHM. H = crew member, M = Alien.
7. Although the tourist didn't understand what the first man had said, he figured out that he had to say, "I am a DELTA", because if he was an Alpha, he had to lie and say that he was a Delta. If he were a Delta, he had to say truth and say that he was a Delta. So, when the second man stated that the first man had said he was a Delta, he was telling the truth; therefore he was a Delta and he was hired. It follows then that the third man was lying and was an Alpha.

## FOOD FOR THOUGHT.

1. Can you write 1,000 by using eight identical digits? In doing so you may, in addito the digits, use signs of operation.
2. It is very easy to write 24 by using three 8's. Now, can you express the same 24 by using three other identical digits?
3. The number 30 may easily be written by three fives; 5x5+5=30. Can you do that by using three other identical digits?
4. What is the smallest integer that can be written with two integers?
5. Write 1 using all the ten integers.
6. Write 10 using 9 five times.
7. Show four different ways of writing 100 with five identical digits.
8. What is the biggest number that can be written with four 1's.

( THE ABOVE QUESTIONS REQUIRE SOME KNOWLEDGE OF ALGEBRA AND GEOMETRY TO ANSWER. WE WOULD LIKE YOUR COMMENTS ON THESE. ANSWERS IN THE NEXT ISSUE.)

— Mr. Venkata Dikshitulu Andavolu
Irvington, New York.

ANSWERS TO THIS MONTH'S QUESTIONS. (from page no. 9) 

1. The three initials of ZIP code stand for Zone Improvement Plan. Any place which has more than 6000 population is given a Zip code. The 1st digit indicates the national area -e.g. "0" for Northeast, "9" for Western, like that. The first three numbers together stand for one of the 552 large cities or sectional centers. The last two digits indicate the delivery area or post office within the sectional center.
2. The five rings inthe Olympic flag represent the Games' competing Continents-Africa, Australia, North America, South America and Europasia. Antarcatica, not a competitor, is not represented.
3. According to culinary experts, the most commonly used seasoning (spice) is the black pepper ! Next best is cinnamon, followed by garlic, etc.
4. Rhode Island ! It has relatively a high percentage of navigationable places, compared to other States.
5. Rhode Island. Its official name is, "State of Rhode Island and Providence Plantations". It is the second most densely populated State in USA
6. The original name of "7-up", invented by C.L.Grigg in 1929, was, "Bib-Label Lithiated Lemon-Lime Soda" !
7. "Smith" is said to be the commonest surname in the English speaking world. There is a Jim Smith Society founded in 1969 by one Jim Smith in Camp Hill, PA 17011. Many Jim Smiths all over the world meet there!
8. Delaware is the First State. You know which is the Capital ?..Dover !
9. Under Revenue Act of 1913, US Constitution Ammendment XVI, the Govt. of USA started the Internal Revenue Dept on March 1st, 1913. Well,from that time, Uncle Sam has been an 'enemy' to many people !
10. Toothpicks !
11. According to the Dept of Tourism, the most travelled period is Thanksgiving period, i.e., the period between the Wednesday before the Thanksgiving day to the Sunday following Thanksgiving. At least 1 in 10 Americans travel at that time !
12. If you guessed 'Tourism' as the answer, you are 100% right. The most resourceful and money fetching both to person and to the Govt, is the Tourist trade and its related things - like air travel, bus, train, motels, hotels, casinos - what not, everything depends on 'tourists'!! The next best, is, the Telecommunications, Electronics group.
13. From Peru-Eucador area. Now there are some 36 varieties, thanks to a lot of research and hybrid productions.
14. The mouse lemur, found in Madagascar is the tiniest primate in the world. Many primates are seen only in Madagascar.
15. The gizmo, known as 'Denver Boot', after the city that first employed it, is a yellow steel clamp that immobilises a car/vehicle, by locking when applied to the front wheel. It is being used in New York, Denver, Miami, Chicago, Washington, Boston to force scofflaws to pay up fines!
16. The 9½ pound 21,327 carat "Brazilian Princess", a light blue topaz is the world's largest cut gem at present. Believe it or not, it was cut from a 75 pound crystal found in eastern Brazil, 25 years ago.
17. They have the same amount of calories ! Both are fats, having approx. 255 cal/oz. Margarine made from vegetable oils, has no cholesterol.
18. The four biggest ones are : Whales, Elephants, Hippopotomus, Rhinos.
19. Like any other horn, it is made up of keratin. A mass of congealed hair on its forehead makes up the Rhino's characterstic and formidable single horn. There is no myth about it; it's as bad/good as any hair!!
20. Buck Island National Undersea Park is said to be the best place to see coral reefs, and multicolored tropical fishes in their natural habitat Buck Island is off St Croix in the US Virgin Islands. In Jamaica's Montego Bay, there is one Old Airport Reef, which is also very good; In Trinidad-Tobago, there is one Buccoo Reef near Tobago which is also good. For the diving enthusiast, the Superbowl of Scuba, is Grand Cayman islands, with its unparrelled caves, tropical fishes, corals et Thousands of scuba divers m ake an annual piligrimage to these islands

# COME SEE INDIA THROUGH OUR EYES.



India. Exotic. Mysterious. A land like no other.

White tigers. Pink cities. Sacred rivers. Enchanted days and nights.

The incredible variety of India is matched only by the incredible variety of Air-India tours.

Tours to match your desires and interests.

We have a lot more tours than anyone else because, obviously, no one knows India like we do.

Ask your travel agent or fill in this coupon.

We'll be seeing you.

**AIR-INDIA**
400 Park Avenue, New York, NY 10022
Tell me all about your India tours.

Name ____________________

Address ____________________

City, State, Zip ____________________

Phone ____________________

My travel agent is ____________________

**The Festival of India is coming to the USA in 1985-1986**

एअर-इंडिया **AIR-INDIA**

TOLL-FREE RESERVATIONS
Continental U.S. 800-223-7776; N.Y. City 212-751-6200

## తెలుగు కళాసమితి రాబోవు కార్యక్రమాలు

**MARCH 29, 1986, శనివారం 10 A.M.**

సంగీత మూర్తి త్రయ దినోత్సవము"
FOOD SCIENCES AUDITORIUM
COOK COLLEGE, RUTGERS UNIVERSITY
NEW BRUNSWICK, NEW JERSEY.
పంచరత్న కీర్తనలు, వాయిద్య సందోహము,
ల సంగీత కచ్చేరీ మొదలయినవైనవి. మీ మీ
స్నేహితులకు చెప్పండి. ఎక్కువ సంఖ్యలో పాల్గొ
నండి. పూర్తి వివరములు మార్చి సంచికలో.

**APRIL 12, 1986; శనివారం 3 గంటలకు**

ఉగాది కార్యక్రమము:
CONACKAMACK MIDDLE SCHOOL
WITHERSPOON STREET, PISCATAWAY, NJ
నాటికలు, నృత్యములు, పాటలు వగైరా.
పాల్గొనదలచిన వారు. Mr. C.S. SASTRY
(201) 390-4037 గారిని సంప్రదించండి.

**SEPTEMBER, 1986.**

వినాయకచవితి కార్యక్రమము
న్యూయార్కులో జరుపబడుతుంది.
పూర్తి వివరములు, రాబోవు సంచికలలో

**PICNIC, SUMMER, 1986**

ఇవేగాక మరి కొన్ని కార్యక్రమ వివరములను వచ్చే
సంచికలలో.

తెలుగు కళాసమితి సభ్యులుగా చేరండి
అమెరికాలో సర్వాంగసుందరంగా వెలువడు
తున్న అమెరికా తెలుగు జ్యోతి నందుకోండి.

ఈ సంచికలో ప్రచురించిన రచనల్లో చాలా
భాగం అమెరికాలోని మనవారు రచించినవే.
ఇంకా కథలను, కథానికలను, వ్యాసములను,
వ్యంగ్యోక్తులను, వ్యంగ్య చిత్రములను,
మీ ఇంటి శుభకార్యములను గురించి
పంపించండి. ఇది మీ పత్రికే. దీని అభి
వృద్ధి పరచడం మీ చేతుల్లో నే వుంది.

PLEASE JOIN AS MEMBERS.

PLEASE RENEW YOUR MEMBERSHIP TOO. APPLICATION FORM ON P. 3.


# KAMALA ENTERPRISES
## INDIAN GROCERY STORE
(ROUTE 27)
251 FRENCH STREET
NEW BRUNSWICK, N.J.
08901
(201) 246-8262
Y.S. MURTHY

- Full Line Of Indo-Pak And West Indies Groceries
- Gold (Bangles, Coins & Chains)
- Jewelry (Semi-Precious Stones, Crystal, etc.)
- Sarees
- Video Movies (Tamil Telegu,
- Malayalam & Hindi Movies For
- Rent From $1.00 A Day
- Fresh Vegetables Every Week Including Karive Paku

కరివేపాకు

- **OUR PRICES CAN'T BE BEAT**
CHECK OUT OUR "SALE PRICES" ON SELECTED ITEMS EVERY WEEK.
- ASK FOR OUR MONTHLY PAYMENT PLAN AT NO INTEREST.

**OPEN SEVEN DAYS A WEEK**
RAIN OR SHINE
STORE HOURS:
MONDAY THRU FRIDAY
10 A.M. TO 8:30 P.M.
SATURDAY & SUNDAY
8:00 A.M. TO 8:30 P.M.
Conveniently Located